




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 113 | వెల : 4 | మంగళవారం 08 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# వైభవంగా రామయ్య పట్టాభిషేకం



హైదరాబాద్, ఏప్రిల్7: భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం



నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నుల పండు గా జరిగింది. ప్రతీఏటా స్వా ముల వారి కళ్యాణం అనం తరం మహా పట్టాభిషేకాన్ని నిర్వహి ంచడం ఆనవా యితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు వివరాలు 2లో

●పోలీసులకు డిప్యూటీ సిఎం భట్టి ఆదేశాలు ●న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు ●తీసుకోవాలని ఆదేశం జుడీషియల్ ●రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థుల కేసులోతక్షణమే చర్యలు తీసుకోవాలని సూచన ●అంతకుముందు మంత్రుల కమిటీతో హెచ్‌సియు ●టీచర్స్ అసోసియేషన్ భేటీ క్యాంపస్‌లో పోలీసు బలగాలను ఉపసంహరించి నిషేధాజ్ఞలు తొలగించాలని ప్రొఫెసర్ల డిమాండ్ ●బలగాల ఉపసంహరణకు ప్రభుత్వం నిర్ణయం ●ఆ మేరకు వైస్‌ఛాన్సలర్‌కు భట్టి లేఖ

## హెచ్‌సియు విద్యార్థులపై
# కేసుల ఉపసంహరణ

**హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల సబ్ కమిటీ సమావేశం సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మంత్రులు దుదిల్లా శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డిలు పాల్గొన్నారు.సబ్ కమిటీతో హైదరాబాద్ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘం(యుహెచ్‌టిఎ), పౌర సంఘాల ప్రతినిధులు సమావేశమై పలు డిమాండ్లను మంత్రుల కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. హెచ్‌సియు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో సబ్ కమిటీ సభ్యులతో చర్చించిన



అనంతరం డిప్యూటీ సిఎం పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి వివరాలు 2లో

## పెరిగిన సిలిండర్
# ధర..

- వినియోగదారులపై పెను భారం



2లో

## స్టాక్ మార్కెట్ పెట్టుబడులు
# అనుకూలం కావు

● మార్కెట్ల కుదేలుపై రాహుల్ వ్యాఖ్యలు

**పాట్నా,ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత స్టాక్ మార్కెట్ల పతనంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. స్టాక్ మార్కెట్లో అపరిమిత డబ్బు సంపాదిస్తున్న ప్పటికీ, అందరికీ దాని ప్రయోజనం లభించదని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు స్టాక్ మార్కెట్‌లో పతనానికి దారితీశారు. ఇక్కడి ప్రజలలో ఒక శాతం కంటే తక్కువ మంది వివరాలు 2లో





2లో

# మద్యం అమ్మకాల జోరు

- భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం

# నేడు, రేపు వర్షాలు



**హైదరాబాద్, ఏప్రిల్7 :** రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేను జంకుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాగల వివరాలు 2లో

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

- మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె
- టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు



2లో

# రజతోత్సవ సభ కోసం హమాలీ సంఘం విరాళం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అందజేత

**మల్లాపూర్, ఏప్రిల్ 7 :** వరంగల్‌లో ఏప్రిల్ 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో విరాళం అందజేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చిగుళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రూ. 1,14,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కే అశోక్, కే రమేశ్, సీహెచ్ అశోక్ పాల్గొన్నారు.



# నూతన ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం

● మరోరోజు ప్రమాణ స్వీకారం చేయనున్న దాసోజు




**హైదరాబాద్, ఏప్రిల్7:** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభ ద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హెచ్‌సియు విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

(మొదటి పేజీ తరువాయి)

న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు. **డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన మంత్రుల కమిటీ...** హెచ్‌సియు క్యాంపస్ నుండి పోలీసు బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలి, నిషేధాజ్ఞలను వెనక్కి తీసుకోవాలని, ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై ఇటీవల నమోదు చేసిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని హెచ్‌సియు టీచర్స్ అసోసియేషన్, పౌర సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇప్పటికీ పోలీసు కస్టడీలో ఉన్న ఇద్దరు విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, కేంద్ర సాధికార కమిటీ క్యాంపస్‌ను సందర్శించే ముందు 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిలో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వే నిర్వహించడానికి నిపుణులైన అధ్యాపకులు, పరిశోధకులకు అనుమతి ఇవ్వాలని మంత్రుల కమిటిని కోరారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం తక్షణం నెరవేర్చక పోవడంతో విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సమావేశానికి హాజరు కాలేదని యుహెచ్‌టిఎ, సివిల్ సొసైటీ ప్రతినిధులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ డిమాండ్లు నెరవేర్చిన తర్వాతే విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మంత్రుల కమిటీ నిర్వహించే సమావేశానికి హాజరవుతారని తెలిపారు. కాగా, యుహెచ్‌టిఎ, సివిల్ సొసైటీ ప్రతినిధుల డిమాండ్లపై మంత్రుల కమిటీ సానుకూలంగా స్పందించింది. ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం, పేర్కొన్న 400 ఎకరాల భూమిని రక్షించడానికి పోలీసుల పహారా తప్పనిసరి అని త్రిసభ్య మంత్రుల కమిటీ తెలిపింది. క్యాంపస్‌లోని మిగిలిన ప్రాంతాల నుండి పోలీసులను ఉపసంహరించుకోవాలనే అంశం గురించి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు ప్రభుత్వం నుంచి లేఖ రాస్తాయని పేర్కొంది. విద్యార్థులు, వసతి గృహాల భద్రత గురించి విసి హామీ ఇచ్చిన తర్వాత, 400 ఎకరాల్లో మినహా, క్యాంపస్ నుండి పోలీసులను ఉపసంహరించుకుంటామని తెలిపింది. విద్యార్థులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలనే డిమాండ్‌కు సంబంధించి, హెచ్‌సియు విద్యార్థులపై దాఖలైన కేసుల పట్ల సానుభూతితో కూడిన దృక్పథానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రుల కమిటీ హామీ ఇచ్చింది. అంతే కాకుండా, సాధ్యమైనంత త్వరగా కేసుల ఉపసమహారణకు పోలీసు శాఖ, న్యాయ శాఖతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని దృష్టిలో ఉంచుకుని, తదుపరి కోర్టు ఆదేశాలు జారీ చేసే వరకు అధ్యాపకులు, విద్యార్థులు సహా ఎవరిని 400 ఎకరాల్లో సర్వేకు అనుమతించలేమని స్పష్టం చేసింది. విద్యార్థులు కోరిన విధంగా యూనివర్సిటీని సందర్శించడానికి కమిటీ అనుకూలంగా ఉందని, కానీ సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతున్న దృష్ట్యా న్యాయపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికిప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి మంత్రుల బృందం రాలేదని చెప్పింది. అయితే ఈ విషయంపై విద్యార్థుల సూచనలు, సలహాలు వినడానికి మంత్రుల కమిటీ సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఈ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ సిసి, ప్రొఫెసర్ శ్రీపర్ణ దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు విస్సా కిరణ్‌కుమార్,ఎన్ఎపిఎం, వి.సంధ్య, డబ్లూటిజెఎసి ప్రతినిధులు కె.సజయ, ఇమ్రాన్ సిద్ధిఖీ, సిడబ్లూఎస్ -ఇండియా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామయ్య పట్టాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)

పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

## పెరిగిన సిలిండర్ ధర..

### - వినియోగదారులపై పెను భారం

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం మధ్య తరగతి వినియోగదారులపై గ్యాస్ భారాన్ని పెంచేసింది. మరోసారి గ్యాస్



సిలిండర్ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. గత వారంలో వాణిజ్య సిలిండర్ ధరను రూ.41కి పెంచిన కేంద్రం ఇప్పుడు గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పిజి సిలిండర్‌పై రూ.50 పెంచింది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహాయ వాయువుల మంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడించారు. అయితే ఈ పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అయితే దీంతో పాటు సోమవారం పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ పెంపు భారం వినియోగదారులపై పడబోదని.. చమురు కంపెనీలే దాన్నీ భరిస్తాయని స్పష్టం చేసింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు ఏప్రిల్ 8వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి.

## స్టాక్ మార్కెట్ పెట్టుబడులు అనుకూలం కావు

(మొదటి పేజీ తరువాయి)

స్టాక్ మార్కెట్లో తమ డబ్బును పెట్టుబడి పెట్టారు. అంటే స్టాక్ మార్కెట్ మీకు అనువైన స్థలం కాదు. దానిలో అపరిమిత డబ్బు సంపాదిస్తారు. కానీ మీరు దాని ప్రయోజనం పొందలేరు ఏప్రిల్ 2న, అధ్యక్షుడు ట్రంప్ స్నేహపూర్వక దేశాలు సహా అమెరికాకు వచ్చే దాదాపు అన్ని దిగుమతులపై రెసిప్రోకల్ టారిఫ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో మన వస్తువులపై 26 శాతం పన్ను కూడా ఉంది. ఈ చర్య ఇవాళ సోమవారం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున షేర్ల అమ్మకాలకు దారితీసింది. భారతదేశ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సూచీ ఇంట్రాడే ట్రేడ్‌లో దాదాపు 4,000 పాయింట్లు- పడిపోయింది.

## మద్యం అమ్మకాల జోరు

### - భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం

**హైదరాబాద్,ఏప్రిల్ 7:** తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో శాఖకు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు- సరఫరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి.

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

- మే 6వ తేదీ అర్థరాత్రి నుంచి సమ్మె
- టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు




**హైదరాబాద్,ఏప్రిల్ 7:** ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఎసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

- కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు




**హైదరాబాద్, ఏప్రిల్7:** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టలు, హెలిప్యాడ్‌లు ఉంటాయి.

## నేడు, రేపు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ మధ్య బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. రాగల 24గంటల్లో బంగాళాఖాతంలో వాయువ్య దిశగా పయనించనున్నది. అనంతరం 48గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇవాళ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 13 వరకు రాష్ట్రంలో పలుచోట్ల అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది.

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడు తూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపే రునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

- ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్ 7:** ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.



# రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతి చోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందం టూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని



రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పు డు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్ధవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

---

# విఫల విపక్షంగా కాంగ్రెస్ పార్టీ



- **ప్రధాన సమస్యలపై కానరాని చిత్తశుద్ధి**
- **పార్లమెంటులో నిలదీయలేకపోతున్న వైనం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్7:** ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఎంతసేపు రాజ్యాంగ ప్రతిని పట్టుకుని రాహుల్ మాట్లాడడం తప్ప ప్రధాన సమస్యలపై నిర్మాణాత్మక చర్యలకు పూనుకోవడం లేదు. అలాగే వక్ఫ్ చట్టం లోని మంచి చెడులపై మాట్లాడలేకపోయారు. అందుకే ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా... ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. కేవలం ఓటు బ్యాక్ రాజకీయాల కోసం వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించారు. అందుకే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ప్రధాన సమస్యలను పార్లమెంటులో చర్చించడంలో కాంగ్రెస్ విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీకిచెక్ పెట్టకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీకి బలం తక్కువున్నా ఏమీ చేయలేక పోతున్నారు. ప్రతిపక్షాల అనైక్యత అవినీతి కారణంగా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించ వచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుం టున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

- **పేరుకే మల్లికార్జున ఖర్గే నాయకత్వం**
- **వ్యవహారాలన్నీ రాహుల్ కనుసన్నల్లోనే ...**



**న్యూఢిల్లీ,ఏప్రిల్7:** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జ ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చెప్పుల కోసం 50 వేలు డిమాండ్.. ఇవ్వనందుకు వరుడికి దేహశుద్ధి



**ఉత్తరప్రదేశ్ :**పెళ్లి తర్వాత వధువు తరపు బంధువులు వరుడి చెప్పులు దాచిపెట్టి సరదాగా ఆట పట్టించడం సాధారణంగా జరిగే ఆచారం. అయితే, ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఈ సరదా కాస్తా విషాదంగా మారింది. చెప్పులు దాచిపెట్టినందుకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, వరుడు కేవలం రూ.5 వేలు ఇవ్వడంతో వధువు తరపు బంధువులు అతనిపై దాడి చేశారు. ఈ ఘటన పెళ్లింట తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తరాఖండ్‌లోని చక్రతాకు చెందిన ముహమ్మద్ షబీర్‌కు ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువతితో శనివారం వివాహం జరిగింది. పెళ్లి తంతు ముగిసిన తర్వాత, 'జూతా చుపాయి' (చెప్పులు దాచడం) ఆచారం నిర్వహించారు. వధువు కుటుంబ సభ్యులు వరుడి చెప్పులను దాచిపెట్టి వాటిని తిరిగి ఇవ్వడానికి రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అయితే, వరుడు వారి డిమాండ్‌కు అంగీకరించకుండా కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చాడు. దీంతో వధువు తరపు బంధువులు ఆగ్రహంతో ఊగిపోయారు. అతడిని బిచ్చగాడిలా ఇంత తక్కువ డబ్బు ఇచ్చావేంటంటూ తీవ్రంగా దూషించారు. ఈ అవమానంతో కోపోద్రిక్తుడైన వరుడి తరపు బంధువులు, వధువు కుటుంబ సభ్యులు తమకు ఇచ్చిన బంగారం నాణ్యత గురించి ప్రశ్నించారు.ఈ చిన్న వివాదం కాస్తా ఇరు కుటుంబాల మధ్య పెద్ద ఘర్షణకు దారితీసింది. వధువు బంధువులు మరింత రెచ్చిపోయి వరుడిని ఒక గదిలో బంధించి కర్రలతో కొట్టారు. ఈ ఘటనతో పెళ్లింట ఒక్కసారిగా భయానక వాతావరణం నెలకొంది.ఈ విషయంపై ఇరు కుటుంబాలు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

పోలీసులు వెంటనే స్పందించి ఇరు కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చి, చివరకు రాజీ కుదిర్చినట్లు తెలిపారు. అయితే, సరదాగా మొ దలైన ఒక ఆచారం ఇలాంటి చేదు అనుభవానికి దారితీయడం బాధాకరమని పలువురు అభి( పాయపడుతున్నారు. ఈ ఘటన ఆ వివాహ జంటకు మర్చిపోలేని ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది.

# ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక మెట్రో కారిడార్ ఎందుకు



**ఢిల్లీ :**దేశంలోని మిగిలిన మహానగరాల్ని పక్కన పెడితే.. దేశ రాజధాని ఢిల్లీలోని మెట్రో వ్యవస్థ ఎంత పెద్దదన్న విషయం తెలిసిందే. నిజానికి ఢిల్లీ మెట్రో లైన్ గురించి పూర్తి అవగాహన తెచ్చుకోవాలంటే.. కనీసం మూడు నెలల పాటు ఆ మహానగరంలో ఉండి.. అదే పనిగా మెట్రోలో ప్రయణిస్తే తప్పించి ఒక పట్టాన అర్థం కాని పరిస్థితి.అంత భారీగా ఉండే ఢిల్లీ మెట్రో రైలుకారిడార్ కు అదనంగా మరో బుజ్జి మెట్రో కారిడార్ ను ఏర్పాటు చేస్తున్నారు.ఈ ప్రత్యేక కారిడార్ లో కేవలం మూడు కోచ్ లతో మెట్రోను నడుపుతారు. ఈ కారిడార్ కేవలం 8 కిలోమీటర్ల దూరమే ఉంటుంది. తక్కువ దూరాల్లో ప్రయాణించే వారి కోసం ఈ కారిడార్ ను ఏర్పాటు చేస్తున్నారు. లజపత్ నగర్ – సాకేత్ జీ బ్లాక్ రూట్ లో మూడు కోచ్ లతో ప్రత్యేక రైల్ సర్వీసును ఇందుకోసం నిర్మిస్తున్నారు. ఢిల్లీ మెట్రో నాలుగో దశలో భాగంగా ఈ కారిడార్ ను ఏర్పాటు చేస్తున్నారు.మిగిలిన కారిడార్ల మధ్య కనెక్టివిటీ పెంచటంతో పాటు.. ప్రస్తుతం ఉన్న కారిడార్లతో సులువుగా ఇంటర్ ఛేంజ్ కోసం ఈ లైన్ ను ఏర్పాటు చేస్తున్నారు.తక్కువ దూరం ప్రయాణం చేసే వారి కోసం ఏర్పాటు చేస్తున్న ఈ కారిడార్ కు ప్రయాణికుల రద్దీ మీద పక్కా అంచనాలతోనే ముందుకు వెళుతున్నారు. ఒక్కో కోచ్ లో దాదాపు 300 మంది ప్రయాణించొచ్చని..అంటే ఒక ట్రిప్ లో 900 మందిని గమ్యస్థానాలకు చేరుకునే వీలు ఉంటుంది. ఈ 8 కి.మీ. కారిడార్ లో మొత్తం 8 స్టేషన్లు ఉంటాయి. ఈ కారిడార్ ను 2028 నాటికి పూర్తి అయ్యేలా పనులు చేపట్టారు.

# ఆ దేశం ప్రమాదకరం.. అమెరికన్లకు తాజా అడ్వైజరీ జారీ



**అమెరికా :**ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరున్న బహమాస్ కు అమెరికన్లను వెళ్లొద్దని పేర్కొంటూ విడుదలైన అడ్వైజరీ ఇప్పుడు వెలుగు చూసింది. వాస్తవానికి మార్చి 31న అడ్వైజరీని జారీ చేయగా.. తాజాగా వెలుగు చూసింది. పర్యాటకంగా ఎంతో మంచి పేరు ఉన్న ఆ దేశంలో ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో ఈ ట్రావెల్ సూచన చేసినట్లు చెబుతున్నారు.ఇటీవల కాలంలో నేరాలు పెరిగిపోవటం.. షార్క్ దాడులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ఆ దేశానికి టూరిజం కోసం వెళ్లే అమెరికన్లు అప్రమతంగా ఉండాలని పేర్కొంది. వీలైతే ఆ దేశానికి వెళ్లకుండా ఉండటం మంచిదని చెప్పింది. కామన్వెల్త్ దేశాల్లో బహమస్ స్వతంత్ర దేశమన్న సంగతి తెలిసిందే. టూరిజం ప్రధాన ఆకర్షణగా ఉండే ఆ దేశంలో ఇటీవల టూరిస్టులను లక్ష్యంగా చేసుకొని దుండగులు దోపిడీలకు పాల్పడుతున్నారు.అదే సమయంలో మహిళలపై లైంగిక వేధింపులు.. హత్యలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ దేశానికి వెళ్లకుండా ఉండటం ఉత్తమమని అమెరికన్లకు ట్రంప్ సర్కారు స్పష్టం చేసింది. బహమస్ సముద్రజలాల్లో షార్క్ దాడుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోందని.. స్విమ్మింగ్.. బోటింగ్ చేసే వేళలో జాగ్రత్తగా ఉండాలని చెప్పింది. మరి ముఖ్యంగా న్యూప్రావిడెన్స్.. గ్రాండ్ బహమా దీవుల్లోని నసౌ.. ఫ్రీపోర్ట్ లో నేరాలు ఎక్కువైనట్లుగా పేర్కొన్నారు.హెూటల్లో అద్దెకు రూంలు తీసుకోవటం సేఫ్ కాదని.. ప్రైవేట్ సెక్యూరిటీ లేని చోట బస చేయటం మంచిది కాదని చెప్పింది. అదే సమయంలో పర్యాటకులు తమ సూచనల్ని పట్టించుకోకుండా గన్స్.. ఆయుధాలు తమ వెంట తీసుకెళ్లటం చట్టవిరుద్ధమని చెప్పింది. రూల్స్ ను అతిక్రమిస్తే ఆ దేశ ఎయిర్ పోర్టు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పింది. అరెస్టు.. జైలు.. ఫైన్ లాంటివి విధిస్తారని.. అందుకే ఆ దేశానికి వెళ్లే అంశంపై జాగ్రత్తగా ఆలోచించుకోవాలని పేర్కొంది.

# తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు

**మహారాష్ట్ర :**లంగాణ ప్రజలకు బిగ్ అలెర్ట్. రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మహారాష్ట్ర నుంచి తమిళనాడు వరకు ఉపరితర ఆవర్తణ ద్రోణి కారణంగా 3 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.మరోవైపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మాత్రం ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆయా జిల్లాల్లో సాధారణం కన్నా రెండు నుంచి



మూడు డిగ్రీల సెల్సియస్ వరకు ఎండలు పెరుగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే నిజామాబాద్‌లో సాధారణం కన్నా 2.2 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 1.1 డిగ్రీలు పెరిగి 41.3 డిగ్రీలు కాగా.. ఖమ్మంలో 2.7 డిగ్రీలు పెరిగి 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వివరిం చింది. అల్పపీడనం ఏర్పడే అవకాశం.. ఉపరితర ఆవర్తన ద్రోణి కొనసాగుతున్న కారణంగా దక్షిణ బంగాళాఖాతంలో మంగళవారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని కూడా వాతావరణశాఖ తెలిపింది. ఇది తీరానికి సమాంతరంగా కదులుతూ బంగ్లాదేశ్ లేదా మయన్మార్ వైపు పయనిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉపరితర ఆవర్తన ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్ లోనూ కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది.ఇక ఇటీవల హైదరాబాద్?నగరంలో వర్షం బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం నుంచి రాత్రి 8 గంటల వరకు కురిసింది.

# పెద్దల సభలో వైసీపీ నంబర్ తగ్గిపోతోందా



**అమరావతి:**వైసీపీకి 2024 ఎన్నికల సమయం దాకా రాజ్యసభలో 11 మంది ఎంపీలు ఉండేవారు. అంటే టోటల్ గా ఏపీ కోటా నుంచి ఉన్న 11 మంది కూడా ఒకే పార్టీకి చెందిన వారే అన్న మాట. అంత క్లీన్ స్వీప్ చేసిన వైసీపీకి ఎన్నికల్లో ఘోర పరాజయం కాగానే సీన్ రివర్స్ అయింది. అందులో నుంచి ఒక్కో ఎంపీ జారిపోతూ వచ్చారు. అలా చూస్తే కనుక ఇప్పటికి నలుగురు ఎంపీలు వైసీపీకి గుడ్ బై కొట్టారు. వారిలో మోపిదేవి వెంకటరమణ పార్టీకి దూరం కావడమే ఒక షాక్ అనుకుంటే పార్టీకి పునాది లాంటి విజయసాయిరెడ్డి కూడా ఫ్యాన్ నీడను వీడి బయటకు వెళ్ళారు. ఇది వైసీపీకి కోలుకోలేని దెబ్బగా మారింది. ఇక నంబర్ పరంగా చూస్తే 7కి వైసీపీ చేరుకుంది. అయితే తాజాగా వక్ఫ్ సవరణ బిల్లు ఓటింగుకు వచ్చినపుడు వైసీపీ విప్ జారీ చేయలేదని టీడీపీ ఆరోపిస్తోంది.ఆ విధంగా చూస్తే వైసీపీ నుంచి కొంతమంది వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు చేశారు అని అంటున్నారు. దానికి లెక్కలు కూడా చూపిస్తున్నారు. రాజ్యసభలో ఎన్డీయే 125 మంది సభ్యుల బలం మాత్రమే ఉంటే 128 ఓట్లు ఎలా వస్తాయని లాజిక్ పాయింట్ ని లేవనెత్తుతున్నారు.మరి మూడు ఓట్లు ఎక్కడివి అన్నదే ఒక చర్చగా ఉంది అయితే వైసీపీ సభ్యులు అందరికీ విప్ జారీ చేశామని అంటున్నారు. కానీ అది ఓటింగ్ తరువాతనే వైసీపీ విప్ జారీ చేసింది అని టీడీపీ అంటోంది. ఇక కూటమిలో కీలకంగా ఉన్న బీజేపీ అయితే దీని మీద మరో ఆరోపణ చేసింది. వైసీపీకి చెందిన ఎంపీ పరిమళ్ నత్వానీ వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు చేశారని ఆ పార్టీ నాయకులు అంటున్నారుఅంటే వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ జరిగింది అని ఆమె చెబుతున్నారు. దాంతో ఆయన ఒక్కరేనా ఇంకా ఎవరైనానా అన్న చర్చ కూడా ఉంది. పరిమళ్ నత్వానీ గుజరాత్ కి చెందిన వారు అంబానీ దోస్త్. ఇక బీజేపీ పెద్దలకు కూడా సన్నిహితులు అని చెబుతారు ఆయన అయితే కచ్చితంగా వ్యతిరేకంగా ఓటు వేయరని అంటున్నారు. అలా చూస్తే ఉన్న ఏడుగురు ఎంపీలలో వైసీపీ బలం ఆరు అయిందా లేక ఇంకా తగ్గిందా అన్న చర్చ కూడా వస్తోంది.బీజేపీ మరిన్ని బిల్లులు అయితే రానున్న రోజులలో ప్రవేశపెడుతుంది. వాటిని రాజ్యసభలో వైసీపీ వ్యతిరేకిస్తే అందులోని ఎంపీలు క్రాస్ చేస్తారా అంతటితో ఆగకుండా పార్టీనే వీడుతారా అన్న చర్చ కూడా ఉంది. అయితే పార్లమెంటరీ పార్టీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి మాత్రం ఒక ఓపెన్ చాలెంజ్ నే విసిరారు. తమ పార్టీ ఎంపీలు అంతా వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగానే ఓటు చేశారు అని ఆయన అంటున్నారు. మొత్తం మీద చూస్తే వైసీపీకి వ్రతం చెడిందా లేక ఫలితం దక్కిందా లేదా అన్నదే చర్చగా ఉంది. ఎందుచేతనంటే ఏపీలో ముస్లిములు ఈ వాదనలలో దేనిని నమ్ముతారో తెలియదు కాబట్టి అంటున్నారు.

# గర్భంతో ఉన్న భార్యను నడి రోడ్డు మీద అంత దారుణంగా కొట్టాడు

**గచ్చిబౌలి :**వీడ్నేం అనాలి. వీడ్నేం చేయాలి? గర్భంతో ఉన్న భార్యను ఎంత జాగ్రత్తగా చూసుకోవాలి. అందుకు భిన్నంగా తప్పుల మీద తప్పులు చేస్తూ.. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉండే ఒక భర్త ఉదంతం షాకింగ్ గా మారింది. నడి రోడ్డు మీద గర్భంతో ఉన్న భార్యను సిమెంట్ ఇటుకతో తీవ్రంగా గాయపరిచి.. చనిపోయిందన్న ఉద్దేశంతో పారిపోయిన ఒక భర్త దుర్మార్గం గచ్చిబౌలిలో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే..హఫీజ్ పేట ఆదిత్య నగర్ లో ఉండే 32 ఏళ్ల మహ్మద్ బస్ రత్ ఇంటీరియర్ పనులు చేస్తుంటాడు. 2023 జనవరిలో అజ్మీర్ దర్గాకు వెళ్లాడు. బస్సు ప్రయాణంలో అతడికి బెంగాల్ కు చెందిన 22 ఏళ్ల షబానా పర్వీన్ పరిచయమైంది. అది కాస్తా ప్రేమగా మారింది. దీంతో ఆమెను 2024 అక్టోబరులో కోల్ కతాకు వెళ్లి పెళ్లి చేసుకున్నాడు. ఆమెను తీసుకొని తాను ఉండే హఫీజ్ పేటకు తీసుకొచ్చాడు.వేరే కాపురం పెడదామన్న పర్వీన్ ఒత్తిడితో తాను ఉండే ఇంటికి



దగ్గర్లో మరో ఇంటిని అద్దెకు తీసుకొని కాపురం పెట్టాడు. పెళ్లికి ముందు తల్లిదండ్రులతో ఉండేవాడు. భార్య మాటలతో తప్పక వారికి దగ్గర్లో మరో ఇంటిని తీసుకున్నాడు. అప్పటి నుంచి భార్యతో విభేదాలు మొదలయ్యాయి. తరచూ గొడవ పడుతున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల పర్వీన్ గర్భం దాల్చింది. రెండు నెలల గర్భంతో ఉన్న ఆమెకు వాంతులు ఎక్కువ కావటంతో మార్చి 29న ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. ఆరోగ్యం మెరుగుపడటంతో ఏప్రిల్ 1 రాత్రి ఇంటికి తీసుకొచ్చాడు. ఈ క్రమంలో ఇద్దరు మళ్లీ గొడవపడ్డారు.అది కాస్తా పెరిగి పెద్దదైంది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన బస్ రత్ భార్యను ఆసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డు మీద పడేసి ఇష్టానుసారం దాడి చేశాడు. పక్కనే ఉన్న సిమెంట్ ఇటుక తీసుకొని ఆమె తల మీద పలుమార్లు కొట్టాడు. దీంతో ఆమె స్పృహ తప్పిపోయింది. ఆమె చనిపోయిందనుకొని అక్కడి నుంచి పారిపోయాడు. అయితే.. తలకు బలమైన గాయం తగలటంతో కోమాలోకి వెళ్లిన ఆమెను నిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు రంగంలోకి దిగి నిందితుడ్ని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపారు. తాజాగా.. ఈ ఉదంతానికి సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్ బయటకు మరోసారి చర్చగా మారింది.

# చైనా-ఇండియా నుంచి 5 విమానాల్లో ఐఫోన్లను తరలించిన యాపిల్



**అమెరికా :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై విధించిన టారిఫ్ ల నుంచి తప్పించుకోవడానికి యాపిల్ కంపెనీ చురుగ్గా స్పందించింది. భారత్, చైనాలలో తయారైన తమ ఐఫోన్లను హడావుడిగా అమెరికాకు తరలించింది. మార్చి నెల చివరి వారంలో కేవలం మూడు రోజుల్లోనే ఏకంగా 5 విమానాల నిండా ఐఫోన్లను అమెరికాకు ఎగుమతి చేసినట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. ఇందులో భారత్ నుంచి మూడు విమానాలు, చైనా నుంచి రెండు విమానాలు ఉన్నాయని సమాచారం.ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమల్లోకి వస్తాయన్న నేపథ్యంలో, మార్చి నెలాఖరులో యాపిల్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. తద్వారా పన్నుల భారం తగ్గించుకోవడానికి భారత్, చైనాల్లోని తమ ఫ్యాక్టరీల్లో తయారైన ఐఫోన్లను వీలైనంత త్వరగా అమెరికాకు చేరవేసింది. ఈ చర్యతో యాపిల్ కంపెనీ కొంతకాలం పాటు ఐఫోన్ల ధరలను స్థిరంగా ఉంచే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ టారిఫ్ లు అమల్లోకి వచ్చినప్పటికీ, ప్రస్తుతానికి ఐఫోన్ల ధరలు పెంచే ఆలోచన లేదని యాపిల్ సంస్థ స్పష్టం చేసింది.భారత్‌పై అమెరికా టారిఫ్‌లు విధించకముందే యాపిల్ ముందస్తు చర్యలు తీసుకుంది. భారత్ నుంచి కేవలం 3 రోజుల్లోనే 5 కార్గో విమానాల్లో ఐఫోన్లు, ఇతర ఉత్పత్తులను అమెరికాకు తరలించినట్లు తెలుస్తోంది. భారత్ తమ ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్నందున, ప్రతీకార సుంకాలు విధిస్తామని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఒకవేళ భారత్‌లో తయారైన ఉత్పత్తులను అమెరికాకు తీసుకెళ్లినప్పుడు అదనపు సుంకాలు విధిస్తే, ఆ మేరకు ధరలు పెంచాల్సి వస్తుంది. అయితే, సుంకాలు అమల్లోకి రాకముందే ఉత్పత్తులను తరలించడం ద్వారా కొంతకాలం ధరలు పెంచకుండా విక్రయించవచ్చని యాపిల్ భావిస్తోంది.ఇదిలా ఉండగా అమెరికా, చైనాల మధ్య వాణిజ్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో యాపిల్ మన దేశంలో ఐఫోన్లు, ఇతర పరికరాల తయారీ/అసెంబ్లింగ్‌ను చేస్తోంది. గతంలో భారత్ నుంచి అమెరికాకు చేసే ఫోన్ల ఎగుమతులపై ఎలాంటి సుంకాలు లేవు. అయితే, ఈ నెల 5 నుంచి 10% సుంకం అమల్లోకి రాగా ఈ నెల 9 నుంచి ఇది ఏకంగా 26%కి పెరగనుంది. దీంతో రానున్న రోజుల్లో ఐఫోన్ల ధరలు పెరిగే అవకాశం ఉంది.యాపిల్ మాత్రమే కాకుండా రత్నాభరణాల రంగం కూడా ఇదే తరహాలో ముందస్తు ఎగుమతులు భారీగా పెంచింది. ముంబయి నుంచి ఈ నెల 1–4 తేదీల్లో అమెరికాకు రత్నాభరణాల ఎగుమతులు ఆరింతలు పెరిగాయి. గతేడాది ఇదే సమయంలో 61 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరగగా, ఈ ఏడాది అవి 344 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.ఈ పరిణామాలపై ఐసియా చీఫ్ పంకజ్ మోహింద్రో స్పందిస్తూ భారత్‌తో వాణిజ్య లోటును దృష్టిలో ఉంచుకునే అమెరికా తాజా సుంకాలు ప్రకటించిందని భావిస్తున్నామని అన్నారు. అమెరికా ఉత్పత్తులపై మన ప్రభుత్వం వెంటనే ప్రతీకార సుంకం విధించకుండా, సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. సౌదీ అరేబియా – యూఏఈలపై కేవలం 10% సుంకమే విధించినందున, ఎలక్ట్రానిక్స్ తయారీలో మనకు పోటీగా ఎదిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మొత్తానికి ట్రంప్ టారిఫ్ ల భయంతో యాపిల్ తీసుకున్న ఈ చర్య, రానున్న రోజుల్లో ఐఫోన్ల ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# కూటమిలో కమలం సలసల...ఎందుకలా

**ఢిల్లీ :**తెలుగుదేశం పార్టీ కూటమిలో ఉన్నవి మూడు పార్టీలు. రెండు ప్రాంతీయ పార్టీలు అయితే ఒకటి జాతీయ పార్టీ. తెలుగుదేశం బలమైన ప్రాంతీయ పార్టీ. కూటమికి సారథ్యం వహిస్తున్న పెద్దన్నగా ఉంది. ఆ తరువాత ఏపీలో ఎదుగుతున్న పార్టీగా జనసేన ఉంది. మూడవది జాతీయంగా బలంగా ఉండి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ. అయితే ఏపీలో మాత్రం ఆ పార్టీకి పెద్దగా ఉనికి లేదు.అయితే కూటమిలో తమను చిన్న చూపు చూస్తున్నారని ఏపీ కమలనాథులు అసంతృప్తిలో ఉన్నారుట. తమను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతు న్నారుట. మరీ ముఖ్యంగా నామినేటెడ్ పదవుల పంపిణీలో బీజేపీకి అన్యాయం జరుగుతోందని వాపోతున్నారుట.



ఇప్పటికి రెండు విడతలుగా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ల జాబితా ప్రకటి ంచారు. ఒదటి విడతలో 47 మార్కెటింగ్ కమిటీలకు చైర్మన్ పదవులు ప్రకటిస్తే అందులో బీజేపీకి దక్కింది రెండు పోస్టులు. తాజాగా మరో 38 మందితో లిస్ట్ రిలీజ్ చేస్తే అందులో దక్కింది ఒక్కటి. ఇలా టోటల్ మూడంటే మూడు ఇచ్చి మూలన కూర్చోబెట్టారు అని తెగ ఫీల్ అవుతు న్నారుట. ఇపుడు మరో లిస్ట్ ప్రిపేర్ అవుతోందని ఈ లిస్టులో అయితే తమకు సున్నా ఇచ్చి షాక్ ఇస్తారా అని కూడా అనుకుంటున్నారుట. మార్కెటింగ్ కమిటీలకు చాలా ప్రాధాన్యత ఉంటుందని తమ నాయకులకు ఎక్కడో ఒక చోట అవకాశం ఇవ్వవచ్చునని బీజేపీ నాయకులు భావిస్తున్నారు. అయితే ఎక్కువ పదవులు టీడీపీ తీసుకున్నా జనసేన కంటే తీసికట్టుగా తమకు పోస్టులు ఇస్తున్నారని మండుతున్నారుట.పార్టీలో ఎంతో మంది దశాబ్దాలుగా పనిచేస్తూ వస్తున్నారని వారందరి లిస్ట్ ఇచ్చామని కానీ మూడు పోస్టులు ఇస్తే ఎలా అని అంటున్నారు. ఏపీలో కూటమి గెలవడానికి బీజేపీ కృషి చాలా ఉందని చెబుతున్నారు. నిజానికి కూటమిలో బీజేపీ కలిశాకనే గెలుపు కళ వచ్చి ందని కూడా అంటున్నారుట. ఇలా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పదవులలో తమకు దెబ్బేశారని బీజేపీ నేతలు అంటున్నారు. పదవుల కోసం పార్టీలో తమ వెంటపడుతున్న వారికి ఏ విధంగా జవాబు చెప్పుకోవాలని కూడా అంటున్నారుట.రేపో మాపో ఆలయ పాలక మండళ్ళ జాబితాను కూడా రిలీజ్ చేస్తారని అందులో కూడా తమ ప్లేస్ నంబర్ ఎక్కడో వెతుక్కో వాల్సిందేనా అని అంటున్నారు. నామినేటెడ్ పదవులు అంటే ఆ రెండు పార్టీలేనా మేము కనిపించమా అని కమలం నేతలు కస్సుబుస్సులాడు తున్నారు ఈ మధ్యనే బీజేపీ మంత్రి సత్య కుమార్ యాదవ్ అయితే ఏపీలో కూటమి గెలుపు వెనక బీజేపీ ప్రభావం కూడా చాలా ఉందని చెప్పారు.మెల్లగా బీజేపీ నేతలు మాట్లాడు తున్నారు. అయితే కూటమి లెక్కలు ఎలా ఉన్నాయా అంటే కేంద్రంలో బీజేపీకి అవసరం అయిన బలాన్ని తమ ఎంపీలు ఇచ్చి ప్రభుత్వం కొనసాగడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని. ఇక ఏపీలో చూస్తే ఉన్నంతలో న్యాయం చేస్తున్నాం కదా అని అంటున్నారు.

# అబ్బాయిలు సేఫ్.. అమ్మాయిలే బలి పశువులు.. స్క్రీన్ టైమ్ ఎక్కువైతే డిప్రెషన్ గ్యారెంటీ



**హైదరాబాద్ :**ప్రస్తుత కాలంలో స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, టెలివిజన్‌లు, డెస్క్‌టాప్‌లు, ల్యాప్‌టాప్‌లు.. ఇలాంటి డిజిటల్ స్క్రీన్‌ల వినియోగం సర్వసాధారణమైపోయింది. అయితే, వీటిని ఎక్కువ సమయం చూడటం, ముఖ్యంగా టీనేజ్ పిల్లల్లో అనేక సమస్యలకు దారితీస్తోందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ప్రత్యేకించి, టీనేజ్ అమ్మాయిలు ఈ దుష్ప్రభావాలను ఎక్కువగా ఎదుర్కొనే ప్రమాదం ఉందని పరిశోధకులు గుర్తించారు. అతిగా స్క్రీన్ చూసే టీనేజ్ అమ్మాయిలు కుంగుబాటు బారిన పడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని స్వీడన్‌కు చెందిన కరోలిన్‌స్కా ఇనిస్టిట్యూట్ నిర్వహించిన ఒక తాజా పరిశోధనలో స్పష్టంగా వెల్లడైంది. ఈ అధ్యయనం టీనేజ్ అమ్మాయిల్లో మానసిక అనారోగ్యానికి, వారు గడిపే అధిక స్క్రీన్ టైమ్‌కు మధ్య బలమైన సంబంధం ఉందని స్పష్టం చేస్తోంది. ఎక్కువసేపు స్క్రీన్‌లకు అతుక్కుపోవడం వల్ల వారి నిద్ర సమయం తగ్గిపోతుందని, నిద్రలేమి సమస్యలు పెరుగుతాయని పరిశోధకులు గుర్తించారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల వారిలో మానసిక ఉద్రిక్తత ఎక్కువ అవుతుందని, ఇది క్రమంగా నిరాశ, నిస్పృహలకు దారితీస్తుందని అధ్యయనం తేల్చింది. కరోలిన్‌స్కా ఇనిస్టిట్యూట్‌కు చెందిన పరిశోధనా బృందం 12 నుంచి 16 ఏళ్ల వయస్సు గల 4,810 మంది టీనేజ్ అమ్మాయిలపై విస్తృతమైన అధ్యయనం నిర్వహించింది. ఈ పరిశోధనకు సంబంధించిన వివరాలు 'పీఎల్ఓఎస్ గ్లోబల్ పబ్లిక్ హెల్త్' అనే ప్రతిష్టాత్మక జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధనలో భాగంగా, అధ్యయనంలో పాల్గొన్న విద్యార్థులు ప్రతిరోజు ఎంత సమయం డిజిటల్ ఉపకరణాల స్క్రీన్‌లను చూస్తున్నారు? వారు రోజుకు ఎంత సమయం నిద్రపోతున్నారు? వారి నిద్ర ఎంత గాఢంగా ఉంటోంది? ఈ కాలంలో వారు ఏ మేరకు నిస్పృహకు లోనయ్యారు? నిస్పృహ లక్షణాలు ఎలా ఉన్నాయి? వంటి అనేక అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించారు. పరిశోధనలో ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడయ్యాయి. స్క్రీన్ టైమ్ పెరిగిన కేవలం మూడు నెలల్లోనే అమ్మాయిల నిద్ర నాణ్యత గణనీయంగా తగ్గిపోయింది. వారి నిద్రపోయే సమయం కూడా తగ్గిపోయింది. నిద్రను కొద్ది నిమిషాల పాటు వాయిదా వేయడం కూడా వారి మొత్తం జీవగడియారం పనితీరుపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని పరిశోధకులు గుర్తించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అధిక స్క్రీన్ టైమ్ అబ్బాయిలను ప్రభావితం చేయడానికి దాదాపు 12 నెలల సమయం పట్టింది. అయితే, అమ్మాయిల్లో మాత్రం స్క్రీన్ టైమ్‌కు, నిద్రాభంగానికి, డిప్రెషన్‌కు మధ్య ఒక బలమైన, విడదీయరాని సంబంధం ఉందని తేలింది. టీనేజ్ అమ్మాయిల్లో స్క్రీన్ టైమ్‌కు, డిప్రెషన్‌కు మధ్య ఉన్న సంబంధంలో నిద్ర దాదాపు 38 నుంచి 57 శాతం వరకు కీలక పాత్ర పోషిస్తోందని పరిశోధకులు నిర్ధారించారు. స్క్రీన్ చూసిన అబ్బాయిల్లో కూడా నిద్రాభంగం ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ నిద్రాభంగం వారి మానసిక ఆరోగ్యంపై పెద్దగా ప్రభావం చూపలేదని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే, 2024 సెప్టెంబర్‌లోనే స్వీడిష్ పబ్లిక్ హెల్త్ ఏజెన్సీ టీనేజర్ల స్క్రీన్ టైమ్‌పై కఠినమైన ఆంక్షలు విధించడం గమనార్హం. ఈ అధ్యయనం ఫలితాలు టీనేజ్ అమ్మాయిల మానసిక ఆరోగ్యంపై అధిక స్క్రీన్ టైమ్ ప్రమాదాలను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, టీనేజ్ పిల్లల్లో ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లను ప్రోత్సహించడం, వారి నిద్ర ప్రాముఖ్యతను వారికి తెలియజేయడం చాలా అవసరం.

# ఇండియాలో ఇంకో 10 ఏళ్లలో యూత్ కనిపించరేమో.. అంతా తాతలు, బామ్మలే



**హైదరాబాద్ :**భారతదేశ జనాభా స్వరూపంలో రానున్న కొన్నేళ్లలో గణనీయమైన మార్పులు చోటుచేసు కోనున్నాయి. జనాభా పెరుగుదల రేటు క్రమంగా క్షీణిస్తుండగా, వయోవృద్ధుల సంఖ్య ఆందోళనకర స్థాయిలో పెరుగుతోంది. తాజాగా కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024' నివేదిక ఈ కీలకమైన అంశాలను వెలుగులోకి తెచ్చింది. ఈ నివేదిక ప్రకారం, దేశంలో జనాభా పెరుగుదల వార్షిక సగటు వృద్ధిరేటు గత కొన్నేళ్లుగా స్థిరంగా తగ్గుతూ వస్తోంది. 1971లో అత్యధికంగా 2.2%గా నమోదైన ఈ వృద్ధిరేటు, 2036 నాటికి కేవలం 0.58%కి పడిపోతుందని అంచనా వేయడం జరిగింది. ఈ గణాంకాలు దేశంలో వృద్ధ జనాభా (60 సంవత్సరాలు పైబడిన వారు) భవిష్యత్తులో భారీగా పెరగనుందనే భయాన్ని కలిగిస్తున్నాయి. దీని ఫలితంగా, దేశంలోని 'ఆధారపడేవారి నిష్పత్తి'లో ఒక కీలకమైన మార్పు సంభవించనుంది. ఇప్పటివరకు యువకులు పెద్దలపై ఆధారపడుతున్న పరిస్థితి ఉండగా, రానున్న రోజుల్లో వృద్ధులు పిన్న వయస్కులపై ఆధారపడే పరిస్థితులు పెరిగే అవకాశం ఉంది. చారిత్రకంగా పరిశీలిస్తే, భారత జనాభా పిరమిడ్ దిగువ భాగంలో విస్తృతంగా ఉండేది, అంటే పిల్లలు, యువత జనాభా ఎక్కువగా ఉండేవారు. అయితే, 2026 - 2036 సంవత్సరాల జనాభా అంచనాల ప్రకారం, ఈ పిరమిడ్ అడుగు భాగం క్రమంగా కుంచించుకుపోనుంది. అదే సమయంలో..పని చేసే వయస్సు గల జనాభా (వర్కింగ్ ఏజ్ గ్రూప్) పెరుగుదల కనిపించనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో యువ జనాభా తగ్గుముఖం పట్టడం వల్ల వయోధికుల సామాజిక, ఆర్థిక బాధ్యతలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. మరోవైపు, దేశంలో మహిళా జనాభా పెరుగుదల స్థిరంగా కొనసాగుతోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం, మొత్తం దేశ జనాభాలో మహిళలు 48.5% ఉన్నారు. 2036 నాటికి ఈ సంఖ్య స్వల్పంగా పెరిగి 48.8%కి చేరుకుంటుందని అంచనా. ఇదే సమయంలో, పురుషుల జనాభా 51.5% నుండి 51.2%కి తగ్గనుంది. గత కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ మహిళల జనాభా పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. 1951లో 14.67 కోట్లుగా ఉన్న గ్రామీణ ప్రాంత మహిళల సంఖ్య, 2036 నాటికి 45.67 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేయగా, పట్టణ ప్రాంత మహిళల జనాభా ఇదే కాలంలో 2.89 కోట్ల నుండి 28.59 కోట్లకు చేరుకోనుంది. లింగ నిష్పత్తిలో కూడా సానుకూల పురోగతి కనిపిస్తోంది. 2011లో ప్రతి వెయ్యి మంది పురుషులకు 943 మంది మహిళలు ఉండగా, 2036 నాటికి ఈ సంఖ్య 952కు చేరుకుంటుందని నివేదిక అంచనా వేసింది.

మొత్తంగా, ఈ నివేదిక భారత జనాభాలో చోటుచేసుకుంటున్న కీలకమైన మార్పులను స్పష్టం చేస్తోంది.

తగ్గుతున్న జనాభా వృద్ధిరేటు, పెరుగుతున్న వృద్ధుల సంఖ్య భవిష్యత్తులో సామాజిక, ఆర్థిక వ్యవస్థలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

# నారాయణ.. నారాయణ.. ఇదేం వ్యాపారం స్వామీ



**అమరావతి:**విద్య నిగూఢ గుప్తమగు విత్తము! అన్నారు భతృహరి!!. విద్యార్థులకు ఇది ఎంత మేరకు నిగూఢమైన సొమ్ముగా ఉంటుందో తెలియదు కానీ.. మారుతున్న విద్యావ్యవస్థ పోకడలు చూస్తే.. తల్లిదండ్రులకు చిర్రెత్తు కొస్తోంది. విద్య ఒకప్పుడు దానంగా ఉండేది. కానీ, ఇప్పుడు ఫక్తు వ్యాపార వస్తువుగా మారిపోయిందన్నది అందరూ అంగీకరించే సత్యం. కొద్దిపాటి పెట్టుబడితో నికర ఆదాయ వనరుగా మారిన విద్యలో ఇప్పుడు.. మరో కొత్త పోకడ కూడా తెరమీదికి వచ్చింది. విద్యార్థులపై ఏటా ఫీజుల భారం పెరిగిపోతోందని తల్లి దండ్రులు ఒకవైపు విలవిల్లాడుతున్నారు. ఎల్ కేజీ విద్యకే రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న సంస్థలు పెరిగిపోతున్నాయి. ఇక, 1 నుంచి 10వ తరగతి అంటే.. ఇంకెన్ని లక్షలో ఊహించుకోవచ్చు. చిన్నపాటి కాన్వెంటు నుంచి ఓ మోస్తరు స్కూలు వరకు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. విద్య ఏమేరకు చెబుతున్నారన్న విషయం పక్కన పెడితే.. వసూలు చేస్తు న్న ఫీజులతోనే తల్లిదండ్రులు ఆపశోపాలు పడుతున్నారు.

ఇక, తాజాగా నారాయణ విద్యాసంస్థల వ్యవహారం మరో దుమారానికి దారి తీసింది. మంత్రి పొంగూరు నారాయణ చైర్మన్‌గా ఉన్న నారాయణ విద్యాసంస్థల్లో ఈ ఏడాది విద్యాసంవత్సరం నుంచి కొత్త తరహా ఫీజులు అమలు చేస్తున్నట్టు ప్రకటించారు. నిన్న మొన్నటి వరకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఏటా ఒక్కసారే ఫీజుల మొత్తాన్ని వసూలు చేసుకునేవారు అయితే.. ఇది కట్టలేక.. విద్యార్థులు అప్పులు చేసి.. మరీ చెల్లించాల్సి వస్తోంది. దీంతో నారాయణ విద్యాసంస్థలు కొత్త పంథాకు తెరదీశాయి. దీనిలో విద్యార్థుల తల్లిదండ్రులకు కట్టాల్సి న ఫీజుల విషయంలో కొంత వెసులుబాటు కల్పించినట్టు కనిపిస్తున్నా.. అదేసమయంలో మరింత బాదు డుకు తెరదీశారు. ఆరు నెలల వరకు నెల నెలా కట్టే ఫీజుల కు ఎలాంటి రుసుములు లేకపోయినా.. 9, 11 మాసాల్లో చెల్లించే ఫీజులపై వడ్డీలు మోపడం ఇప్పుడు వింతగాను.. విచిత్రంగాను ఉండడం గమనార్హం. 9 మాసాల్లో నిర్ణీత ఫీజులు చెల్లించేవారు.. నూటికి 2 రూపాయల చొప్పున వడ్డీ కట్టినట్టు అదనంగా చెల్లించాలి. ఇక, 11 మాసాల వరకు చెల్లించేవారు.. ఏకంగా 3.5 రూపాయల చొప్పున లెక్కించి అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. మరి ఇదేం బాదుడో.. అర్థం కావడం లేదని తల్లిదండ్రులు విలపించే పరిస్థితి వచ్చింది. మరి ఈ పోకడకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయకపోతే.. మున్ముందు.. తల్లిదండ్రుల పరిస్థితి దారుణంగా మారే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు.

# నేడే కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం..



**కరీంనగర్ :**తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు ప్రమాణ్య స్వీకారం చేయనున్నారు. పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ఉదయం 9:15 గంటల నుంచి 11:30 గంటల మధ్య నిర్వహించనున్నారు. ఎనిమిది మంది ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికయ్యారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఇందులో భాగంగా.. ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలానే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించారు. అయితే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, శ్రీపాల్‌రెడ్డి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత నెలకొంది. వీరు మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# వివాదంలో వైసీపీ ఎమ్మెల్యే సీతమ్మకు తాళి..హిందూ సంఘాల ఫైర్



**కర్నూలు:**కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి అనూహ్యంగా ఓ వివాదంలో చిక్కుకున్నారు. నిన్న శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఆయన సీతమ్మ వారికి తాళిబొట్టు కట్టి కలకలం రేపారు. రాములోరి కళ్యాణంలో విరూపాక్షి పాల్గొన్న సందర్భంగా చోటు చేసుకున్న ఈ ఘటన నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది. దీనిపై హిందూ సంఘాలు ఫైర్ అవుతున్నాయి. కర్నూలు జిల్లా ఆలూరు నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన బుసినే విరూపాక్షి.. నిన్న శ్రీరామనవమి సందర్భంగా రాములోరి కళ్యాణంలో పాల్గొని సీతమ్మకు తాళి కట్టేశారు. దీంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. ఆలూరు నియోజకవర్గంలోని సొంత ఊరు చిప్పగిరిలో జరిగిన రాములోరి కళ్యాణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో సీతమ్మకు ఎమ్మెల్యే విరుపాక్షి ఎలా తాళి కడతారని హిందూ సంఘాలు మండిపడుతున్నాయి.

ఎమ్మెల్యే విరూపాక్షి రాములోరి కళ్యాణంలో పాల్గొని సీతమ్మకు తాళికట్టిన వీడియో వైరల్ అవుతోంది. ఇందులో విరూపాక్షి పంతులుగారి సమక్షంలోనే భాజాభజంత్రీల మధ్య ఇలా సీతమ్మకు తాళి కడుతున్నట్లు కనిపించింది. దీంతో అక్కడే ఉన్న వారంతా ఆయన్ను ఎందుకు వారించలేదనే చర్చ జరుగుతోంది. అలాగే ఆయన తాళి కట్టిన తర్వాత

అయినా వారు గుర్తించలేదని అర్థమవుతోంది. అక్కడికి వచ్చిన భక్తులు కూడా ఈలలు వేస్తూ ఈ కార్యక్రమంలో సందడి చేసి నట్లు దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనిపై విరూపాక్షి కానీ, వైసీపీ కానీ ఇప్పటిపరకూ స్పందించలేదు.

# సుప్రీంకోర్టులో మిథున్ రెడ్డి భారీ ఊరట

**ఢిల్లీ :**దేశ అత్యున్నత న్యాయస్థానంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి భారీ ఊరట లభించింది. అరెస్టవుతారంటూ వార్తలు వస్తోన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలను జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయనను అరెస్ట్ చేయకూడదంటూ సూచించింది. మద్యం విధానంలో మిథున్ రెడ్డి అరెస్టును ఎదుర్కొంటోన్నారంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఆయనను అరెస్ట్ చేయడానికి ఏపీ సీఐడీ అధికారులు ఢిల్లీకి సైతం వెళ్లారంటూ వార్తలొచ్చాయి. అదే



సమయంలో- గతంలో ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయి. ఈ క్రమంలో- పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. దీన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. నేడు జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మహదేవన్‌తో కూడిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. మిథున్ రెడ్డి తరఫున సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలను వినిపించారు. ముందస్తు బెయిల్ పిటీషన్ విషయంపై ఏపీ హైకోర్టులో చోటుచేసుకున్న వాదోపవాదాల గురించి వివరించారు. మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందంటూ గతంలో ఏపీ సీఐడీ- ఇటీవలే హైకోర్టుకు వెల్లడించిన విషయాన్ని కూడా

ఈ సందర్భంగా మను సింఘ్వీ ప్రస్తావించినట్లు తెలు స్తోంది. మద్యం విధానం కేసు దర్యాప్తులో మిథున్ రెడ్డిని నిందితుడిగా తాము పేర్కొనలేదంటూ ఏపీ సీఐడీ అధికారులు ఏపీ హైకోర్టుకు వివరించారనే విషయాన్ని కూడా సుప్రీం దృష్టికి తీసుకెళ్లారని చెబుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అరెస్ట్

# ద్వారక పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేసిన కుబేరుడు అనంత్ అంబానీ

**గుజరాత్ :**భారతీయ బిలియనీర్ , రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ అయిన అనంత్ అంబానీ తన ఆధ్యాత్మిక చింతనను చాటుకున్నారు. తన కుటుంబం యొక్క పూర్వీకుల స్థలమైన గుజరాత్‌లోని జామ్‌నగర్ నుండి పవిత్ర నగరమైన ద్వారకకు ఆయన ఇటీవల ఒక ఆధ్యాత్మిక పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేశారు. ముఖేష్ , నీతా అంబానీల చిన్న కుమారుడైన అనంత్, మార్చి 29న ప్రారంభించిన ఈ 170 కిలోమీటర్ల యాత్రను ఏప్రిల్ 6న ముగించారు. ఈ యాత్ర ఆయన జీవితంలో ఒక ప్రత్యేకమైన సందర్భం, ఎందుకంటే అదే రోజు ఆయన 30వ పుట్టినరోజు , శ్రీరామ నవమి కూడా కావడం విశేషం. అనంత్ అంబానీ ఈ కఠినమైన పాదయాత్రను ఎంతో నిష్టతో పూర్తి చేశారు. నివేదికల ప్రకారం.. ఆయన ప్రతిరోజూ దాదాపు 20 కిలోమీటర్లు నడిచారు. ప్రత్యేకంగా రాత్రిపూట ప్రయాణించడం ద్వారా సాధారణ ప్రజలకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అంతేకాకుండా, ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో ఆయన తన దినచర్యలో భాగంగా ప్రతిరోజూ 6-7 గంటల పాటు హనుమాన్ చాలీసా, సుందరకాండ , దేవి స్తోత్రం వంటి పవిత్ర గ్రంథాలను పఠిస్తూ గడిపారు. అనంత్ అంబానీ భారీ శరీరాకృతిని కలిగి ఉన్నప్పటికీ, 170 కిలోమీటర్ల దూరం నడవడం ఆయనకు శారీరకంగా ఎంతో సవాలుతో కూడుకున్న పని అని చెప్పవచ్చు. అయినప్పటికీ ఆయన తన సంకల్ప బలంతో ఈ యాత్రను పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ సందర్భంగా అనంత్ అంబానీ భార్య రాధిక మర్చంట్ మాట్లాడుతూ, గత ఏడాది వివాహం జరిగిన తర్వాత అనంత్ ఈ పాదయాత్ర చేయాలని



గట్టిగా కోరుకున్నారని తెలిపారు. ఆయన తన ఆధ్యాత్మిక ఆకాంక్షను నెరవేర్చుకోవడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. అనంత్ అంబానీ తన మానవత్వాన్ని చాటుకున్నారు. మాంసం కోసం తరలిస్తున్న దాదాపు 250 కోళ్లను ఆయన గమనించారు. వాటిని రక్షించాలని నిర్ణయించుకున్న ఆయన, వాటి అసలు ధర కంటే రెండింతలు చెల్లించి కొనుగోలు చేశారు. అనంతరం వాటిని గుజరాత్‌లోని తన స్వంత రక్షణ శిబిరానికి సురక్షితంగా తరలించారు. ఈ సంఘటన ఆయనలోని దాతృత్వాన్ని , జంతువుల పట్ల ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. మొత్తానికి అనంత్ అంబానీ ద్వారక పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేయడం ఆయన జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తిరుపతి రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ కొత్త పాంబన్ బ్రిడ్జి మీదుగా

**తమిళనాడు** :తమిళనాడులోని రామేశ్వరం వద్ద కొత్తగా నిర్మించిన పాంబన్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చిన తరువాత పలు రైలు సర్వీసులు పునరుద్ధరణకు నోచుకున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి రామేశ్వరానికి రైళ్లు అందుబాటులోకి వచ్చాయి.నిన్నటి వరకు ఈ సౌకర్యం ఉండేది కాదు. పాత పాంబన్ బ్రిడ్జిని మూసివేయడంతో రామేశ్వరం వరకు రాకపోకలు సాగించిన రైళ్లన్నీ కూడా మండపం వద్దే ఆగిపోయేవి. ఇప్పుడు కొత్త వంతెన అందుబాటులోకి రావడం వల్ల రైలు సర్వీసులను రామేశ్వరం వరకు పొడిగించారు. గతంలో ఉన్న వాటిని యధాతథంగా పునరుద్ధరించారు.శ్రీరామనవమిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాంబన్ బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన విషయం తెలిసిందే. దీనితో పాటు తాంబరం- రామేశ్వరం ఎక్స్‌ప్రెస్‌కూ ఆయన జెండా




ఊపారు. కొత్త వంతెనపై మొట్టమొదటి సారిగా ఈ రైలు రాకపోకలు సాగించిన విషయం తెలిసిందే. ఫలితంగా- వివిధ నగరాలు, ప్రధాన పట్టణాల నుంచి రామేశ్వరానికి రైలు సర్వీసులు అందుబాటులోకి వచ్చినట్టయింది.ఈ జాబితాలో తిరుపతి సైతం ఉంది. గతంలో తిరుపతి నుంచి రామేశ్వరానికి ట్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ నడిచేది. పాత పాంబన్ వంతెనను మూసివేయడం వల్ల ఈ రైలు మండపం వరకే రాకపోకలు సాగించేది. ఇప్పుడు పునరుద్ధరించిన ఎక్స్‌ప్రెస్ జాబితాలో దీన్ని కూడా చేర్చారు దక్షిణ రైల్వే అధికారులు. తిరుపతి నుంచి మండపం వరకు వెళ్లే నంబర్ 16779 ఎక్స్‌ప్రెస్ కొత్త పాంబన్ బ్రిడ్జి మీదుగా రామేశ్వరం వరకూ వెళ్తుంది.తిరుపతి నుంచి బయలుదేరి వెళ్లే ఈ రైలు పాకాల జంక్షన్, కాట్పాడి జంక్షన్, వేలూరు కంటోన్మెంట్, తిరువణ్ణామలై, విల్లుపురం జంక్షన్, తిరుపాద్రిపులియూర్, కడలూర్ పోర్ట్, చిదంబరం, సర్కాజి, మైలాడుథురూ జంక్షన్, కుంభకోణం, పాపనాశం, తంజావూరు, తిరుచిరాపల్లి, దిండిగల్ జంక్షన్, కొడైకెనాల్ రోడ్, మధురై జంక్షన్, మనమధురై జంక్షన్, పరమకుడి, రామనాథపురం, మండపం మీదుగా రాకపోకలు సాగిస్తుంది.అలాగే.. నంబర్ 22613 అయోధ్య కంటోన్మెంట్- రామేశ్వరం, 22535 బనారస్- రామేశ్వరం, 20849 భువనేశ్వర్- రామేశ్వరం, 20498 ఫిరోజ్‌పూర్- రామేశ్వరం ఎక్స్‌ప్రెస్‌లు పునరుద్ధరించిన రైళ్ల జాబితాలో ఉన్నాయి.వీటితో పాటు 16849 తిరు చిరాపల్లి జంక్షన్- రామేశ్వరం, 16751 చెన్నై ఎగ్మోర్- రామేశ్వరం 16618 కోయంబత్తూర్- రామేశ్వరం, 22661 చెన్నై ఎగ్మోర్- రామేశ్వరం, 22622 కన్యాకుమారి- రామేశ్వరం, 16 734 ఓఖా- రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ రైళ్లు మండపంలో హాల్ట్ అయ్యే టైమింగ్స్‌ను సవరించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. డిప్యూటీ కలెక్టర్ మృతి, నలుగురికి తీవ్ర గాయాలు



**అన్నమయ్య జిల్లా** :అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని సంబేపల్లి మండలం యర్రగుంట్ల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఈ ప్రమాదంలో హంద్రీనీవా కెనాల్ (హెచ్ ఎన్ఎస్) పీలేరు యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి (50) మృతి చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఘటన జరిగిన వెంటనే క్షతగాత్రులను రాయచోటి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆస్పత్రిలో బాధితులను అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. మృతి చెందిన డిప్యూటీ కలెక్టర్ రమాదేవి అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు కోఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు.రమాదేవి స్వస్థలం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం. పీలేరు నుంచి రాయచోటిలోని కలెక్టరేట్ గ్రీవెన్స్ కార్యక్రమానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# అమరావతికి కేంద్రం బిగ్ న్యూస్ రూ.4285 కోట్లు రిలీజ్



**అమరావతి** :అమరావతి రాజధాను లు మొద లుపెట్టేందుకు సిద్ధమవుతున్న చంద్ర బాబు సర్కార్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం గతంలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ సహా వివిధ సంస్థల నుంచి తీసుకునే రూ.15 వేల కోట్ల రుణాలకు గ్యారంటీ ఇచ్చిన కేంద్రం.. ఇందులో భాగంగా ఇవాళ తొలి విడతగా నిధులు విడుదల చేసింది. దీంతో అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధాని వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వానికి ఊరట దక్కింది.ఏపీలో అమరావతి రాజధాని అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం తొలి విడత నిధులు విడుదల చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి రూ.4,285 కోట్ల నిధులు విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచ బ్యాంకు నుండి మొదటి విడతగా 205 మిలియన్ డాలర్లను అందుకున్న తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు రూ.4285 కోట్ల నిధుల్ని విడుదల చేసింది.అమరావతి రాజధాని నగరంలో ఫేజ్1 అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు కలిసి 1600 మిలియన్ డాలర్లు (రూ.13,600 కోట్లు) నిధులిచ్చేందుకు గతంలోనే అంగీకరించాయి. ఇందులో ఒక్కో బ్యాంక్ 800 మిలియన్ డాలర్ల మేర నిధులు సమకూర్చడానికి అంగీకరించాయి. అయితే అమరావతి తొలి దశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15,000 కోట్ల రూపాయలను కేటాయించగా.. మరో రూ.1,400 కోట్లను తమ నిధుల నుంచి కేంద్రం కేటాయిస్తోంది.ప్రపంచ బ్యాంకు అందించిన వివరాల ప్రకారం అమరావతి రాజధాని ప్రాజెక్ట్ ఈ ఏడాది జనవరి 22న అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా తొలి విడతగా 205 మిలియన్ డాలర్ల నిధుల్ని గత నెలలో విడుదల చేశారు. దీంతో కేంద్రం కూడా ఇందులో నుంచి అమరావతి రాజధానికి ఈ నిధులు విడుదల చేసింది. దీంతో అమరావతిలో నిర్మాణాల పునఃప్రారంభానికి ఊతం లభించబోతోంది.

# విజయవాడలో ఫ్రీ హాస్టల్స్ అక్కడ వారికి ఫుడ్, బెడ్ ఉచితం



**విజయవాడ** :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేకమైన దృష్టిని సారించి కృషి చేస్తున్నామని పదే పదే చెబుతోంది. ఇక ఇదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయ వాడలో ఒక సరికొత్త ఆలోచనను అమలు చేసిన ఏపీ ప్రభుత్వం ఉద్యోగాల కోసం, ఉపాధి అవకాశాల కోసం విజయవాడకు వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి ఉచిత వసతి సదుపాయాన్ని కల్పించడానికి శ్రీకారం చుట్టింది.విజయవాడలో నాలుగు చోట్ల వసతి గృహాలుఏపీ ప్రభుత్వం జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం కింద నిరుద్యోగ యువతకు ఉపాధి, ఇతర పనుల కోసం విజయవాడకు వచ్చిన వారికి, వారు ఇబ్బంది పడకుండా ఉండేందుకు వసతి గృహాలను ఏర్పాటు చేసింది. ఉద్యోగం లేకుండా నిరుద్యోగులుగా ఉన్నవారు, కనీసం రూమ్ రెంట్ కూడా ఏర్పాటు చేసింది.

# బాబు మీద వైసీపీ కంటే ఘాటుగా కామ్రేడ్



**అమరావతి:**ఏపీలో కామ్రేడ్స్ కి బలం లేకపోవచ్చు. సైద్ధాంతిక బలం వారికి ఉంది. వారు అవినీతి అక్రమాలకు వ్యతిరేకం అన్న భావన అయితే గట్టిగా ఉంది. ఇదిలా ఉంటే అయిదేళ్ళ పాటు టీడీపీతోనే కలసి నడచిన సీపీఐ బీజేపీతో జట్టు కట్టిన తర్వాత దూరం అయిందిఆ మీదట గత పది నెలలలో విమర్శలు చేసినా అవి ఒక మాదిరిగానే ఉండేవి. కానీ ఫస్ట్ టైం వైసీపీ కంటే ఘాటుగా సీపీఐ బాబు మీద విమర్శలు ఎక్కుపెట్టింది. ఏపీలో అప్పులు ఎక్కువ అయ్యాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ మండిపడుతున్నారు.జగనే నయం ఆయన కంటే మీరే ఎక్కువ అప్పులు తెచ్చారు అని కూడా నిందించారు. కొత్త ఆర్థిక సంవత్సరం మొదలైన రెండు రోజులకే ఏకంగా అయిదు వేల కోట్ల అప్పు తెచ్చారని బాబు మీద ఒక రేంజిలో ఫైర్ అయ్యారు. అమరావతి కోసం ఎక్కడ లేని అప్పులూ చేస్తున్నారని ఆయన విమర్శించారు.అసలు జర్మనీలో కేఎఫ్ డబ్ల్యూ అన్న సంస్థ ఉన్న సంగతే ఎవరికీ తెలియదని అన్నారు. అలాంటి చోటకు కూడా వెళ్ళి అప్పులు తెచ్చారు అంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. అమరావతి రాజధాని కోసం ఏకంగా 62 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అమరావతి రాజధాని సెల్ఫ్ ఫైనాన్స్ క్యాపిటల్ అని చెప్పి ఇబ్బడి ముబ్బడిగా ఈ అప్పులు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. అప్పులు కావు కేంద్రం ఇచ్చే గ్రాంట్లు అని మొదట చెప్పి ఇపుడు అవన్నీ అప్పులుగానే చూపిస్తున్నారు అని ఫైర్ అయ్యారు. ఏపీలో అప్పుల మీద ఒక శ్వేత పత్రం రిలీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే ఉన్నట్లుండి సడెన్ గా ఎందుకు కామ్రేడ్ ఈ విధంగా విమర్శలు చేశారు అన్నది చర్చగా ఉంది. కేంద్రంలో బీజేపీ వక్ఫ్ బిల్లుకు టీడీపీ జనసేన కలసి అనుకూలంగా ఓటు చేశాయి. మరో వైపు బీజేపీతో ఈ రెండు పార్టీల బంధం దీర్ఘకాలంలో కొనసాగేలా కనిపిస్తోంది అన్నది కూడా అర్థం అవుతోంది.దాంతో టీడీపీ మీద ఎర్రన్నలు కన్నెర్ర చేస్తున్నారు అని అంటున్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ క్యాపిటల్ అయినా దానిని ఒక రూపూ షేపూ తీసుకుని రాకపోతే అక్కడ మిగులు భూములు అమ్ముడు పోవు కదా అని కూటమి నేతలు అంటున్నారు.దాని కోసం అయినా ఖర్చు చేయాలి కదా అని చెబుతున్నారు. రేపటి రోజుల భూములకు ధరలు వచ్చి మొత్తం అన్ని అప్పులూ తీర్చేస్తే అది సెల్ఫ్ ఫైనాన్స్ క్యాపిటల్ అవదా అని అంటున్నారు మొత్తానికి జగన్ మేలు ఆయన కంటే ఎక్కువ అప్పులు చేస్తున్నారు అని సీపీఐ అనడంతో పాటు అమరావతి మీద విమర్శలు చేయడంతో కొత్త చర్చ అయితే స్టార్ట్ అయింది.

# రోడ్డు మీద మహిళపై రాడ్డుతో దాడి.. 'తెనాలి'లో షాకింగ్ సీన్

**తెనాలి మండలం:**అమ్మాయి కావొచ్చు.. మహిళ కావొచ్చు. ఒకసారి వారు 'నో' చెబితే నో అని మాత్రమే. దానికి మరే ముచ్చట లేదు. ఈ విషయాన్ని పట్టించుకోకుండా.. మహిళల విషయంలో చులకన భావం ఎక్కువగా ఉండే కొందరి తీరు ఎంత అభ్యంతరకరంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే.. ఇలాంటి తీరు అంతకంతకూ పెరిగి.. హద్దులు దాటేస్తుంటాయి.తాజాగా అలాంటి ఉదంతమే తెనాలి మండలంలో చోటు చేసుకుంది.తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కు అత్యంత సన్నిహితంగా తిరిగేవాడు సముద్రాల పవన్ కుమార్ అలియాస్ లడ్డు. తాజాగా రాడ్డుతో మహిళ మీద దాడి చేసిన వైనం సంచలనంగా మారింది. పోలీసుల కథనం ప్రకారం కోపల్లె గ్రామానికి చెందిన 33 ఏళ్ల మహిళతో పవన్ కుమార్ ఫోన్ లో మాట్లాడుతూ ఉండేవాడు. అయితే.. అతని తీరు నచ్చని ఆమె అతనితో కొద్ది రోజులుగా మాట్లాడటం మానేసింది,తాజాగా ఆమె పని చేసే కంపెనీ కొత్త ఆఫీసు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దీని కోసం ఆమె విజయవాడకు వెళ్లారు. అప్పటికే అక్కడ ఉన్న అతను తను ఫోన్ చేస్తే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించాడు. ఆమె స్పందించలేదు. ఆ రోజు సాయంత్రం ఊరికి వచ్చిన తర్వాత ఆమెకు మరోసారి ఫోన్ చేసి ఊరి చివరకు రాకుంటే ఆమెను.. ఆమె భర్తను చంపేస్తానని బెదిరించాడు.దీంతో అక్కడకు వెళ్లిన ఆమెపై రాడ్డుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. తెనాలిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆమె.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పవన్ ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టుకు హాజరుపర్చగా.. నెల్లూరు జైలుకు తరలిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అతడి మీద బోలెడన్ని ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది అక్టోబరులో తాను పిలిస్తే



ఆగలేదని ఒక వ్యక్తిని తీవ్రంగా కొట్టి జైలుకు వెళ్లి వచ్చాడు. ఇతడి నేరపూరిత వ్యవహారశైలి నేపథ్యంలో అతడిపై పీడీ యాక్టు పెట్టేందుకు చెబుతున్నారు.

# తెలంగాణ హైకోర్టులో వాయిదా

**హైదరాబాద్** :రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చెట్ల నరికివేత వ్యవహారం మరో మలుపు తిరిగింది. దీనికి వ్యతిరేకంగా దాఖలైన వివిధ పిటీషన్లపై తెలంగాణ హైకోర్టు విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. ప్రస్తుతం ఈ అంశం సుప్రీంకోర్టులో కూడా విచారణలో ఉన్నందున ఈ నిర్ణయం తీసుకుంది. అప్పటివరకు చెట్ల నరికివేతకు బ్రేక్ పడింది.హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ రేణుక యారా డివిజన్ బెంచ్ సమక్షానికి ఈ పిటీషన్లు విచారణకు వచ్చాయి. ఈ ప్రాంతంలో 400 ఎకరాల అటవీ భూమిలో చెట్ల నరికివేతను వ్యతిరేకిస్తూ వాట ఫౌండేషన్, రిటైర్డ్ సైంటిస్ట్ కలపల బాబురావు దాఖలు చేసిన మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యం, విద్యార్థి సంఘాలు దాఖలు చేసిన పిటిషన్లు అవి.వాట ఫౌండేషన్ తరపున సీనియర్ న్యాయవాది ఎస్ నిరంజన్ రెడ్డి తన వాదనలను వినిపించారు. ప్రస్తుతం ఈ అంశం సుప్రీంకోర్టులో కూడా విచారణలో ఉందని



గుర్తు చేశారు. దీనిపై మరింత విచారణ జరపాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పుడు నేరుగా ఈ విషయాన్ని విచారిస్తోన్నందున- మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయని గుర్తు చేశారు.దీనికి న్యాయమూర్తులు బదులిస్తూ- పిటీషన్‌దారులందరూ అంగీకరిస్తే విచారణను వాయిదా వేస్తామని అన్నారు. సెలవుల తరువాత విచారణ చేపడతామని అన్నారు. అటవీ మంత్రిత్వ శాఖ తరపున సీనియర్ అడ్వొకేట్ మేనకా గురుస్వామి తన వాదనలు వినిపించారు. ఈ కేసుపై తప్పుడు వార్తలు వస్తోన్నాయని ఆందోళన వ్యక్తం చేయగా..లిఖితపూరకంగా కౌంటర్ దాఖలు చేయాలని బెంచ్ ఆదేశించింది.కాగా కంచ గచ్చిబౌలిలో చెట్ల నరికివేత అంశంపై సుప్రీంకోర్టు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి కీలక ఆదేశాలను జారీ చేసింది. 400 ఎకరాల అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేత అంశం సుప్రీంకోర్టు సమక్షానికి వచ్చింది. దీన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. మధ్యంతర నివేదికను అందజేయాలంటూ సూచించింది.తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) 400 ఎకరాల అటవీ ప్రాంతాన్ని సందర్శించాలని నివేదికను అందజేయాలని పేర్కొంది. అలాగే తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, గచ్చిబౌలి ప్రాంతాల్లో చెట్ల నరికివేతకు అనుమతి లేదంటూ ఆదేశించింది.

# ఆహార కల్తీలో టాప్‌లో తెలుగు రాష్ట్రాలు.. ఏ ఏ స్థానాల్లో అంటే

**తమిళనాడు** :ఒకవైపు వాతావరణంలో కాలుష్యం పెరిగిపోయి ప్రజారోగ్యం గాలిలో దీపంగా మారింది. మరోవైపు కట్టడి లేని కల్తీ ఆహారంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు తప్పదని హెచ్చరికలు వస్తున్నాయి. ఆహార పదార్థాల తయారీలో.. వాటిని నిల్వ చేయడంలో.. ప్యాకింగ్‌లో.. తయారీ కోసం నూనెలు, కారం పొడి, పిండి పదార్థాలు, పసుపు, మసాలా లాంటివి అన్ని ప్రస్తుతం కల్తీ అవుతూనే ఉన్నాయి.మహానగరాలు, పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ఆహార పదార్థాల విక్రయాలు భారీగా పెరిగిపోయాయి.ఎక్కడపడితే అక్కడ బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లు రాత్రి, పగలు అనే తేడా లేకుండా అందుబాటులో ఉంటున్నాయి. ఇక సిటీల్లో అయితే ఇంట్లో వంటలకు స్వస్తి పలికి ఉదయం టిఫిన్లు మొదలు రాత్రి భోజనం వరకు అన్నీ బయటే కానిచ్చేసే వారు ఎందరో ఉన్నారు. మందుబాబులకు అయితే చెప్పాల్సిన పనే లేదు. ఏం తింటున్నాం.. ఏం తాగుతున్నాం అనే విషయం కూడా వారికి ఆలోచనకు వచ్చే పరిస్థితులు లేవు. ఇదే అదనుగా చేసుకొని నాణ్యతను పట్టించు కోకుండా అడ్డగోలుగా



ఆహార పదార్థాలను కల్తీ చేసేస్తున్నారు.ఈ క్రమంలోనే 2021-24 మధ్య దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార పదార్థాల నమూనాలు, అందులో కల్తీగా తేలిన నమూనాల వివరాలను కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్రాల వారీగా ఇటీవల పార్లమెంటుకు నివేదించింది. ఆహార భద్రత అధికారులు గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార నమూనాల్లో సగటున 22 శాతం కల్తీవే ఉండటం అందరికీ షాక్ ఇస్తుంది. ఈ లెక్కల ప్రకారం ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు టాప్ లో నిలిచాయి.ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు 20 శాతం సగటుతో దక్షిణాది రాష్ట్రాల్లో అగ్రస్థానంలో ఉంది. 14 శాతంతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణలో సేకరించి పరీక్షించిన ప్రతి 100 నమూనాల్లో 14 కల్తీ ఆహారంగా తేలుతున్నాయి. ఇక ఆ తర్వాత 13.11 శాతంతో కేరళ.. 9 శాతంతో ఆంధ్రప్రదేశ్.. 6.30 శాతంతో కర్ణాటక తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

# కొత్తగడి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని

### ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కలిసిన - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 7 పరిగి :** ఎస్సీ,ఎస్టీ బాలికలను కులం పేరుతో దూషించి దాడి చేసిన వికారాబాద్ జిల్లా కొత్తగడి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలత,ను సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్, మానవ హక్కుల వేదిక, యంవి పౌండెషన్ సంస్థలు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేయగా స్పందించింన చైర్మన్ బక్కి వెంకటయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ పొన్ చెసి బాలికలపై దాడి సంఘటన వివరాలను తెలుసుకొని బాలికలపై దాడి చేసి, కులం పేరుతో అవమానించిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. సస్పెండ్ చెసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు రోహిత్ లు పాల్గొన్నారు.

# గిరిజన భవన్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

### బిఎంపి పార్టీ ఎల్ హెచ్ పి ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**పరిగి :**రాష్ట్ర వ్యాప్తంగా గిరిజను లకు ట్రైకా రుణాలను వెంటన్నే ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న 2 వందల 19 కోట్ల రూపాయలు లబ్దిదారులకు ఇవ్వాలని సోమ వారం తెలంగాణ గిరిజన సంక్షేమ భావనన్ని గిరిజన సంఘాల ఐక్యవేదిక లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముట్టడి కార్య క్రమనికి పిలుపునిచ్చారు.ఇందులో భాగంగానే రాష్టంలో ఎక్కడికక్కడ గిరిజన నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బిఎంపి పార్టీ అధ్యక్షులు ఎల్ హెచ్ పి ఎస్ సలహాదారులు ఘట్యా నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్,లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో గిరిజను ల ఉద్యమాని ఆపలేరు గిరిజనులకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన రెండు వందల పంతొమ్మిది కోట్ల రూపాయలు తక్షణమే విడుదలచెయ్యాలీ గిరిజన సంక్షేమ నిధులను రాజీవ్ యూవ వికాస్ వైపు మళ్లీస్తున్నది.ఈ ప్రభుత్వం దీనికి వ్యతిరేకంగా రాష్టంలో ఉన్న అన్ని గిరిజన సంఘాల అధిపథ్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# న్యూట్రిషన్ కిట్లు అందజేత...



**శంకరపట్నం/ ఎప్రిల్ 07**: శంకరపట్నం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో నిక్షై పోషణ్ కార్యక్రమంలో భాగంగా 15 మంది టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లు అందజేసినట్లు మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ తెలిపారు.న్యూట్రిషన్ కిట్ లో వేరుశనగ,మైసూర్ పప్పు, కందిపప్పు,పెసరి పప్పు,బియ్యం,పల్లి నూనె వంటి వస్తువులు ఉంటాయని వివరించారు.ఇవే కాకుండా ట్రీట్మెంట్ తీసుకుంటున్న టీబీ పేషెంట్లకు ప్రతినెల 1000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పేషెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

# పని భారం తగ్గించాలని ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి



**శంకరపట్నం/ఎప్రిల్ 07:**శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ కు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సోమవారం వినతిపత్రం అందజేశారు.గ్రామాల్లో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో పంచాయతీ కార్యదర్శులకు అదనపు బారం పడుతుందని తెలిపారు.వేసవికాలంలో నీటి నిర్వహణ మరియు పైప్ లైన్ మరమ్మతులు,ఉపాధి హామీ పనుల నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ వికాసం,ఇంటి పనుల వసూలు తదితర పనుల భారం పడుతుందని,ఈ రేషన్ కార్డు సర్వేపై మినహాయింపు కల్పించాలని కోరుతూ ఎంపీడీవో కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# వీడిన హత్యా మిస్టరీ

### సొంత మామ ను దారుణంగా హత్య చేసిన అల్లుడు భార్యను తన వెంట పంపనందుకే హత్యకు పాల్పడిన నిందితుడు

**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 7 పరిగి :** వికారాబాద్ జిల్లాలో సంచలనం రేపిన ఓ వ్యక్తి దారుణ హత్య కేసును చేదించిన పోలీసులు నిందితుడు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్టు తెలిపిన పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, హత్యకు సంబం ధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమ మండలం ఖమ్మం నాచారం గ్రామానికి చెందిన బోయిని మొగులయ్య,తన పొలం దగ్గర నిద్రిస్తున్న సమయంలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేయడం జరిగింది.మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్న మృతుడి అల్లుడు ఎడ్ల మల్లేష్ ను సోమవారం అదుపు లోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్టు తెలిపారు. గత



కొన్నేళ్ల క్రితం దోమ మండలం మోత్కూరు గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేష్,కు మృతుడు మొగులయ్య కూతురుని ఇచ్చి వివాహం చేయగా వారికి ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా గత కొన్ని రోజులుగా భార్య తో తరచు గొడవ పడ్డప్పటికి పలుమార్లు నిందితుడు మల్లేష్,ను మందలించి తన కూతురిని తిరిగి కాపురానికి పంపినప్పటికీ తన తీరు మారక పోవడంతో మల్లేష్ భార్య తన పుట్టింటికి ఖమ్మం నాచారం వచ్చి తల్లిదండ్రుల దగ్గర ఉండగా తన భార్యను నా వెంట పంపాలని మామతో పలుమార్లు గొడవకు దిగినప్పటికీ మొగులయ్య అతని వెంబడి తన కూతురిని పంపకుండా తన దగ్గర పెట్టుకోవడం జరిగింది.దీన్ని మనసులో పెట్టుకున్న నిందితుడు ఎడ్ల మల్లేష్,ఎలాగైనా మొదలయ్య,ను అంతమొందిస్తే నా భార్య నా వెంట వస్తుందని కక్ష పెంచుకొని శనివారం నాడు రాత్రి ఆవుల షెడ్డులో మంచంపై నిద్రిస్తున్న మొగులయ్య,ను నిందితుడు ఎడ్ల మల్లేష్ ఆ పక్కన గుడిసెలో ఉన్న గొడ్డలితో మెడపై ముఖంపై నెత్తిపై దారుణంగా విచక్షణ రైతంగా నరికి అట్టి గొడ్డలిని ఆ పక్కలో ఉన్న నీటి గుంతలో పడేసి నిందితుడు అటు నుండి పారిపోయాడు తీవ్ర రక్తస్రావమైన మృతుడు మొగులయ్య అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. ఇట్టి విషయంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎవరి మీదైనా అనుమానం ఉందా అని అడగగా మృతుడి భార్య పదమం ఫిర్యాదు మేరకు అల్లుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్న నిందితుడు ఎడ్ల మల్లేష్,పై కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్ కు పంపినట్టు పోలీసులు తెలిపారు.

# సైబర్ నేరాల నియంత్రణపై పోలీస్ కళాజాత

**పెన్ పహాడ్ :**పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పెన్ పహాడ్ SI గోపీ క్రిష్ణ మండల కేంద్రంలోనీ దోసపహాడ్ గ్రామం లో సైబర్ నేరాలపైన, అన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.
SI గోపీ కృష్ణ మాట్లాడుతూ ఎస్పీ కె. నరసింహ IPS గారి ఆదేశాల మేరకు ప్రజలకు పోలీసుకు మైత్రి కలిగి ఉండాలని పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని గ్రామ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసినారు.ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు ఉందన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. గ్రామంలో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు.మన గ్రామ వాతావరణం మన పిల్లల, యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది.సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డ్ లలో ఒకసారి నమోదైతే పేరు ఎప్పటికీ అలాగే నిలిచి పోతుంది. పెద్దలను చూసి యువత అదే మార్గంలో నడుస్తుంది.సమస్యలు సృష్టిస్తారు, గొడవలు పాల్పడతారు అని ఒక వ్యక్తిపై రౌడీ షీటర్, సస్పెక్ట్ షిటర్ గా పోలీసు రికార్డ్ లో నమోదైతే జీవితకాలం ముద్ర అలాగే ఉంటుంది. ఎలాంటి అల్లర్లు జరిగిన, ఎన్నికల సమయం వచ్చిన సమస్యలు సృష్టించే వ్యక్తిని ప్రతి సారి బైండోవర్ చేస్తాము. మీ



ఇంటికి ఎన్నికల సమయంలో, ఇతర అత్యవసర సమయంలో పోలీసు వారు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు అంటే మీకు చెడు పేరు వస్తుంది.యువత ఒక్కసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే విషయంలో, పాస్ పోర్ట్, వీసా పొందే విషయంలో పోలీసు అనుమతులు ఇవ్వబడవు,సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.మహిళలను గౌరవించాలి,మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 871268 6056 కి ఫిర్యాదు చేయవచ్చు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది.ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, తక్కువ వడ్డీ లోన్‌లు ఇస్తాము,డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది ఇలాంటివి ఎవరైనా అపరిచి తులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దు.బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు. అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లడి ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు.రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి,మద్యం తాగి వాహనాలు నడపవద్దు , పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామంలోకి రానివ్వద్దు, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.గ్రామంలో ప్రభుత్వ పథకాలను దుర్వి నియోగం చేయవద్దు. PDS బియ్యంతో అక్రమ వ్యాపారం చేయొద్దు.పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలి.శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు.ఈ కార్యక్రమం నందు హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, కానిస్టేబుల్ లింగయ్య రామాంజనేయులు, పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య,గోపయ్య,చారి, కృష్ణ, నాగార్జున, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# వీధుల్లో విహరిస్తూ.. స్ట్రీట్ ఫొటోగ్రఫీ ఉత్తమ టెక్నిక్స్

నగరాలు, పల్లెల్లోని వీధుల్లో విహరిస్తూ.. అక్కడి ప్రజలు, వారి జీవితం, సంస్కృతిని ఫొటోలు తీయడమే.. స్ట్రీట్ ఫొటోగ్రఫీ. ఆయా సందర్భాల్లో అనుకోకుండా దొరికే అద్భుతమైన క్షణాలను కెమెరాల్లో బంధించే అద్భుతమైన కళ ఇది. స్ట్రీట్ ఫొటోగ్రఫీకి సంబంధించి.. ఉత్తమ టెక్నిక్స్, కెమెరా సెట్టింగ్స్, కంపొజిషన్ ఐడియాలు, ఎడిటింగ్ టిప్స్ గురించి తెలుసుకుందాం. తద్వారా మీరు స్ట్రీట్ ఫొటోలను ప్రొఫెషనల్ స్థాయిలో తీయగలిగేలా తయారవుతారు. స్ట్రీట్ ఫొటోగ్రఫీ అంటే నగరాలు, పల్లెల జీవనశైలి, వీధుల సంస్కృతి, ప్రజల భావోద్వేగాలు, ఆర్కిటెక్చర్ వంటి అంశాలను సహజమైన రీతిలో ఫొటోలు తీయడమే. ఇది అక్కడి ప్రజల నిజమైన కథనాలను చెప్పే ఒక మాధ్యమం. నగరంలో అనుకోని సంఘటనలు, బిజీబిజీగా ఉండే వీధులు, ట్రాఫిక్, గుళ్లు, బజార్లు మొదలైన వాటిని ఫొటోల్లో బంధించవచ్చు. స్ట్రీట్ ఫొటోగ్రఫీ ఎక్కువగా నేచురల్, కాండిడ్ షాట్స్‌పై ఆధారపడుతుంది. మనం తీసే స్ట్రీట్ ఫొటోలు ఒక మంచి కథను చెప్పగలగాలి. మరి అలాంటి స్ట్రీట్ ఫొటోగ్రఫీకి ఎలాంటి సెట్టింగ్స్ వాడితే మంచిది? పదండి తెలుసుకుందాం.
హెచ్‌డీఆర్ మోడ్ : ఇది లైటింగ్, డిటెయిల్స్‌తోపాటు నీడలను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది.
ప్రో మోడ్ : ఐఎస్‌ఓ, షటర్ స్పీడ్, వైట్ బ్యాలెన్స్‌ను మీరే పూర్తిగా కంట్రోల్ చేయండి.
బరస్ట్ మోడ్ : ఫాస్ట్ యాక్షన్ మూమెంట్స్ (చిన్నారులు ఆడుకోవడం, రోడ్ ట్రాఫిక్, పక్షులు ఎగరడం) క్యాప్చర్ చేయడానికి ఈ మోడ్ మంచి ఆప్షన్.
నైట్ మోడ్ : రాత్రి సమయంలో లైటింగ్ తక్కువగా ఉన్నప్పుడు ఫొటోలు తీయడానికి సాయపడుతుంది.
ప్రోటిప్ : ఫొటోలో వేగంగా కదులుతున్న సబ్జెక్ట్ ఉంటే.. షటర్ స్పీడ్ తగ్గించండి (1/250 1/500 sec), ఐఎస్‌ఓను స్వల్పంగా పెంచండి. ఇది ఫొటోకు మంచి పానింగ్ ఎఫెక్ట్ ఇస్తుంది.
రూల్ ఆఫ్ థర్డ్స్ : ప్రధాన సబ్జెక్ట్‌ను ఫ్రేమ్‌లో ఒకపక్కకు ఉంచడం వల్ల.. స్ట్రీట్ ఫొటోలు చాలా బాగా కనిపిస్తాయి. మొబైల్ కెమెరా సెట్టింగ్స్‌లో గ్రిడ్ లైన్స్ ఆన్ చేసి.. రూల్ ఆఫ్ థర్డ్స్‌ను ఫాలో అవ్వండి.
లీడింగ్ లైన్స్ : వీధిలో ఉండే రోడ్లు, ఫుట్‌పాత్‌లు, మెట్రో ట్రాక్‌లు, వంతెనలు మొదలైన వాటిని ఉపయోగించి.. మీ కంపొజిషన్‌ను ఆకర్షణీయంగా మార్చుకోవచ్చు.
ఫ్రేమింగ్ : కిటికీలు, గేట్లు, బాల్కనీలు, నీడలను ఉపయోగిస్తూ.. మెయిన్ సబ్జెక్ట్‌ను ఫ్రేమ్ చేయండి.
రిఫ్లెక్షన్ : నీటి బిందువులు, కారు అద్దాలు, అద్దాల మేడలపై పడే ప్రతిబింబాలను వాడుతూ.. వీధులను సరికొత్త కోణాల్లో క్యాప్చర్ చేయండి.
నెగెటివ్ స్పేస్ : కంపొజిషన్‌లో ఎక్కువ భాగం ఖాళీగా వదిలి, ప్రధాన సబ్జెక్ట్‌కు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వండి. ఇలా చేయడం వల్ల ఫొటోలు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.
ప్రో టిప్ : వీధుల్లో వివిధ రంగుల అలంకరణలు, గ్రాఫిటీ, దేవుళ్ల చిత్రాలు, కాంతులు వంటి వాటిని ఉపయోగించి.. క్రియేటివ్ షాట్స్ తీసుకోండి.
గోల్డెన్ అవర్ (సూర్యోదయంసూర్యాస్తమయం) : గోల్డెన్ అవర్‌లో వెలుతురు సున్నితంగా ఉంటుంది. ఇది స్ట్రీట్ ఫొటోలకే కాదు, షాడోస్, లైట్ కాంబినేషన్ కోసం కూడా మంచి సమయం.
హార్ష్ సన్‌లైట్ (మధ్యాహ్నం వెలుగు) : మిట్ట మధ్యాహ్నం వేళలో కాంతి ఎక్కువగా ఉంటే.. నీడలను క్రియేటివ్‌గా వాడుకోండి. దీనివల్ల డీప్ కాంట్రాస్ట్ ఉన్న ఫొటోలు అద్భుతంగా వస్తాయి.
నైట్ అండ్ ఆర్టిఫీషియల్ లైటింగ్ (నైట్ స్ట్రీట్ ఫొటోగ్రఫీ) : వీధి దీపాలు, నియాన్ సైన్‌బోర్డులు, వాహనాల లైట్లను ఉపయోగించి కలర్‌ఫుల్, మూడీ షాట్స్ తీయవచ్చు. లాంగ్ ఎక్స్‌పోజర్ ఉపయోగించి లైట్ ట్రైల్స్‌ను ట్రై చేయండి.
ప్రో టిప్ : రాత్రి స్ట్రీట్ ఫొటోగ్రఫీలో ఐఎస్‌ఓ ఎక్కువగా పెంచకుండా, ట్రైపాడ్ లేదా స్టెడీ హ్యాండ్‌ను ఉపయోగించండి.
క్రియేటివ్ ఐడియాస్
కాండిడ్ మూమెంట్స్ : వీధుల్లో ప్రజలను.. వారికి తెలియకుండానే ఫొటోలు తీయండి. అప్పుడే సహజసిద్ధమైన ఎక్స్‌ప్రెషన్స్ క్యాప్చర్ అవుతాయి.
కలర్స్ అండ్ కాంట్రాస్ట్ : వీధుల్లో కలర్‌ఫుల్ సీన్స్‌ను హైలైట్ చేయండి. రంగురంగుల భవనాలు, పురాతన ఇండ్ల ముందు ఉండే పెద్దపెద్ద దర్వాజాలను ఫొటోలు తీయండి.
స్మార్ట్ ఫ్రేమింగ్:వాహనాల అద్దాల రిఫ్లెక్షన్స్, నదుల నీటిలో ప్రతి బింబాలను వాడుతూ భవనాలు,మనుషులను క్యాప్చర్ చేయండి.
మోనోక్రోమ్ స్ట్రీట్ ఫొటోస్ : బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు.. నగర జీవితంలోని ఫీలింగ్స్‌ను మరింత బలంగా చూపిస్తాయి.
సిల్హౌట్స్ అండ్ షాడోస్ : సూర్యోదయం, సూర్యాస్తమయ వేళల్లో సిల్హౌట్ ఫొటోలు అద్భుతంగా వస్తాయి.
ఫైనల్ వర్డ్స్ : స్ట్రీట్ ఫొటోగ్రఫీ గొప్ప కళ. ప్రతి నగరానికీ తనకే సొంతమైన ఓ చరిత్ర ఉంటుంది. ఆ నగరపు వీధుల్లో విహరిస్తూ.. ఆ చరిత్రను క్యాప్చర్ చేయండి. ఆ నగర కథను ఫొటోల్లో బంధించండి. సరైన లైటింగ్, కంపొజిషన్, కెమెరా సెట్టింగ్స్‌ను ఉపయోగించి.. ప్రొఫెషనల్ లెవల్ స్ట్రీట్ ఫొటోలు తీయండి. మొబైల్ ఫోన్ తీసుకోండి.. వీధుల్లోకి వెళ్లి అద్భుతమైన మీ నగర కథను ఫొటోలుగా మలచండి!

# అగ్నికి ఆజ్యం పోసినట్టు.. మయన్మార్‌లో కుంభవృష్టి.. 3500 దాటిన భూకంప మరణాలు

**మయన్మార్ :** మయన్మార్ భూకంప ప్రాంతంలో మృత్యుఘోష కొనసాగుతోంది. మార్చి 28న మధ్యాహ్నం అక్కడ సంభవించిన భారీ భూకంప ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. తాజా సమాచారం ప్రకారం ఇప్పటిదాకా ఆ భూ విలయంలో మరణించిన వారి సంఖ్య 3,500 దాటింది. మరో 4,850 మంది గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఇంకో 220 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది.గత నెల 28న మధ్యాహ్నం నిమిషాల వ్యవధిలోనే 7.7, 6.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రకంపనలకు రోడ్లు, వంతెనలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో పలు దేశాల రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. మరోవైపు ప్రస్తుత విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది.అయితే ఈ భూ విలయానికి ఇప్పుడు వర్షం తోడైంది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తోంది. బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. దాంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. రెస్క్యూ టీమ్స్ కోసం ఏర్పాటు శిబిరాల టెంట్‌లు గాలులకు కొట్టుకుపోతున్నాయి. వారికి సంబంధించిన సామాగ్రి పూర్తిగా తడిసిపోయింది. ఒకవైపు శిథిలాల కింద మృతదేహాలు, మరోవైపు భారీ వర్షాలు కురుస్తుండటంతో కలరా లాంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మత్తు వద్దు,మనో వికాసం ముద్దు:తోట పవన్



**హనుమకొండ: ఏప్రిల్ 7,**
హనుమకొండ 7వ డివిజన్‌లోని కంచరకుంట ప్రాంతంలో యువత కోసం క్రీడా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనే దృష్టితో, యువతలో మానసిక ఉల్లాసం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ప్రత్యేకంగా ముందుకొచ్చారు. ఈ సందర్భంగా తోట పవన్ మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో యువత మానసిక ఉల్లాసానికి దారులు దొరకక మత్తు పదార్థాల వైపు మళ్ళుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని దానికి పరిష్కార మార్గంగా ఇండోర్ గేమ్స్, ఔట్డోర్ గేమ్స్ సదుపాయాలని వారికి అందుబాటులోకి ఇస్తే మత్తువైపు వెళ్లే అవకాశాలు తక్కువగా ఉంటాయనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ క్రమంలో మెకాబ్ డిసిగ్న్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో క్యారమ్ బోర్డులు అందించి, యువతకు వినోదంతో పాటు మనోబలాన్ని పెంచే ఒక మంచి అవకాశాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సాంఘికత పెరిగేలా, సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించటం జరిగింది.ఈ సందర్భంగా తోట పవన్ మాట్లాడుతూ..ఇలాంటి చిన్న క్రీడా పరికరాలు కూడా యువతలోని ప్రతిభను వెలికి తీయడంలో, స్నేహభావాన్ని పెంపొందించడంలో ఎంతో మేలు చేస్తాయి. మెకాబ్ డిసిగ్న్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేసింది.ఇది కేవలం ఒక ఆరంభం మాత్రమే అని, భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తోట పవన్ హామీ ఇచ్చారు.

# అంగరంగ వైభవంగా కోప్పోల్
## సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**గుర్రంపోడు: ఏప్రిల్ 7**
:గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామం లో శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవము అంగ రంగ వైభవముగా వేద పండితుల మంత్రోచ్చాల నడుమున కన్నుల పండుగ నిర్వహించారు గ్రామ ప్రజలు ఉదయము నుండే ఆలయానికి బారులు తీరారు.గ్రామంలోని ప్రజలు కళ్యాణానికి పుస్తే మెట్టెలు, తలంబ్రాల బియ్యము పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించారు. ఈ యొక్క కళ్యాణ మహోత్సవంలో వేద పండితులు అన్నపర్తి వెంకట్రామయ్య శర్మ, కాటేపల్లి చిన్న వెంకట నరసయ్య శర్మ, అనపర్తి రామకృష్ణ శర్మ, చిత్తలూరి హరిప్రసాద్ శర్మ,కాటేపల్లి గిరి పంతులు, అనపర్తి శివాజీ శర్మ,ఆలయ చైర్మన్ అయితేగోని పరమేష్ గౌడ్ , మాజీ ఎంపీపీ మాధవి జగదీశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై నరేష్
## మజ్జిగ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ డుబ్బులు నాన్నయ్య



**చింతల మానేపల్లి:ఏప్రిల్ 07,**
:కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని బస్ స్టాప్ లో మాజీ ఎంపీపీ డుబ్బుల నాన్నయ్య వారి తల్లిదండ్రులు డుబ్బుల పోచయ్య,బయాక్క జ్ఞాపకార్థము గా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా, ఎస్ఐ నరేష్ పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మహేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మారుతి , సీనియర్ నాయకులు బింకారి నారాయణ, ఆరెకుల సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, డీలర్ మస్తాన్, నాయకులు పురుషోత్తం చారి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి-వైద్యాధికారి డాక్టర్ సరోజ**




**చెన్నారావుపేట: 7 ఏప్రిల్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లా డుతూ: ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండటం వలన వ్యాధుల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించ వచ్చుని, ప్రజ లు ఆరోగ్యంగా జీవించటానికి మన శరీరం పట్ల అవగాహన కలిగి ఉండటంతో పాటు పౌష్టిక ఆహార తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఉదయం నడవటం, శారీరక కసరత్తులు చేయటం ద్వారా శరీరం దృఢంగా తయారయ్యి వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చుని సూచి ంచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో కూడా ర్యాలీ నిర్వ హిం చారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేరు, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, హె ల్త్ సూ పర్ వైజర్లు రామెల్, కీర్యా, సువార్త, వైద్య సిబ్బంది సురేందర్, సరియ, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ ధరల పెంపుపై కేంద్రం క్లారిటీ



**ఢిల్లీ : ఏప్రిల్ 7, :**
పెట్రోల్ ధరల పెంపుపై కేంద్రం క్లారిటీ
దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రం క్లారిటినిచ్చింది. ఎక్సైజ్ సుంకం మాత్రమే పెరిగిందని, దానిని సదరు కంపెనీలే భరిస్తాయని కేంద్రం తెలిపింది. దీని వల్ల పెట్రోల్ ధరలల్లో ఎటువంటి మార్పు ఉండదని, ప్రజలు ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ రూ.2 పెంచిన సంగతి తెలిసిందే.

# గిన్నిస్ రికార్డు నెలకొల్పిన ఎలుక.. ఎక్కడంటే




**కంబోడియా : ఏప్రిల్ 7,**
:లిబాంబుల నుంచి ఓ దేశాన్నే కాపాడి ఎలుక గిన్నిస్ రికార్డు సృష్టించింది. కంబోడియాకు చెందిన ఎలుక రోనిన్కు బాంబులు గుర్తించడం పని. రోనిన్ ఇప్పటివరకు భూమిలోని 109 ల్యాండ్మన్లు, 15 బాంబులు గుర్తించింది. వాటి నుంచి కాపాడిన రోనిన్ను ఆ దేశ ప్రజలు హీరోగా కీర్తిస్తున్నారు. రోనిన్కు ముందు మగావా అనే ఎలుక 71 మైన్లు, 38 బాంబులు గుర్తించింది. దీంతో రోనిన్ అత్యధిక పేలుడు పదార్థాలను గుర్తించిన ఎలుకగా నిలిచింది.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కడ్తాల్: ఏప్రిల్ 7,**
కర్కల్ పహాడ్ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన సిలివేరు శ్రీను గత నెల అనారోగ్యంతో మృతి చెందాడు. ఇవాళ ఉదయం శ్రీను భార్యను పిల్లను ఎమ్మెల్యే ఇంటికి పిలిపించుకుని, మీకు మేము, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని,ఎవ్వరు బాధ పడొద్దని భరోసా ఇచ్చి ,తక్షణ సహాయం కింద 200,000 లక్షల (రెండు లక్షలు) రూపాయలు ఆర్థిక సహాయం అందించారు . తన పిల్లల మంచి భవిష్యత్తు, పై చదువులకోసం సహకారం చేస్తా అని అన్నారు.శ్రీను తనకోసం చాలా కష్టపడి పనిచేశాడని గుర్తుకు చేసుకుంటూ, ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం అని కుటుంబ సభ్యులను ఓదార్చుతూ భరోసానిచ్చారు.

# ఆహారకల్తీ.. రెండో స్థానంలో తెలంగాణ.. నాలుగో స్థానంలో ఆంధ్రప్రదేశ్



**తెలంగాణ : ఏప్రిల్ 7,** :ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఆహార భద్రత అధికారులు గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార నమూనాల్లో సగటున 22 శాతం కల్తీవే ఉండటం గమనార్హం. 2021-24 మధ్య దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార పదార్థాల నమూనాలు, అందులో కల్తీవిగా తేలిన నమూనాల వివరాలను కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ రాష్ట్రాల వారీగా ఇటీవల పార్లమెంటుకు నివేదించింది.ఈ లెక్కల ప్రకారం ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. తెలంగాణలో సేకరించి పరీక్షించిన ప్రతి 100 నమూనాల్లో 14 కల్తీ ఆహారంగా తేలుతున్నాయి. తమిళనాడు 20 శాతం సగటుతో దక్షిణాది రాష్ట్రాల్లో అగ్రస్థానంలో ఉంది. కేరళ 13.11 శాతం, ఆంధ్రప్రదేశ్ 9 శాతం, కర్ణాటక 6.30 శాతంతో వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి

# వక్ఫ్ బిల్లుపై పిటిషన్లు.. అత్యవసర విచారణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్



**ఢిల్లీ :ఏప్రిల్ 7,**
:వక్ఫ్ బిల్లుపై పిటిషన్లు.. అత్యవసర విచారణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్‌వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం పక్షాల తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించడానికి అత్యున్నత ధర్మాసనం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

# గాల్లో ప్రయాణికురాలు
## మృతి.. విమానం అత్యవసర ల్యాండింగ్




**ముంబై : ఏప్రిల్ 7,** :గాల్లో ప్రయాణికురాలు మృతి.. విమానం అత్యవసర ల్యాండింగ్‌ముంబై నుండి వారణాసికి వెళ్తున్న ఇండిగో విమానంలో ప్రయాణిస్తున్న సుశీలాదేవి(89) అనే మహిళ గాల్లో అనారోగ్యానికి గురి కావడంతో, విమానాన్ని ఛత్రపతి సంభాజీనగర్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆదివారం రాత్రి 10 గంటల సమ యంలో ఈ ఘటన జరిగింది. ల్యాండింగ్ అనంతరం వైద్య బృందం ఆమెను పరీక్షించి మరణించినట్లు ప్రకటించింది. పోలీసులు ఫార్మాలిటీలు పూర్తి చేశారు. ఆ తర్వాత విమానం వారణాసికి పయనమైంది.

# సాలూరు మున్సిపల్ టాయిలెట్ కు అయ్యో పాపం ఎంత కష్టమొచ్చింది



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,ఏప్రిల్ 7** :చెప్పుకోలేని కష్టాలన్నీ ఒక మున్సిపల్ టాయిలెట్ కు వచ్చాయి... ఈ టాయిలెట్ ను ప్రజలకు అందుబాటు లో ఉండేందుకు నిర్మించారు.కొన్నాళ్ళు బాగానే ఉంది.గత కొన్ని నెలలుగా వాడుక లో లేదు. అధీక రద్దీ గల ప్రాంతం లో ఈ పరిస్థితి వలన దూర ప్రాంతం నుండి వచ్చే ప్రజలకు ఇబ్బందికరం గా ఉంది .గత కమిషనర్ కు తెలియజేసినా ఫలితం శూన్యం.ప్రస్తుత సాలూరు మున్సిపల్ కమిషనర్ బోడపాటి వరప్రసాద్ వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించగా అమ్మవారి పండుగ లోపు పూర్తి చేస్తామని తెలిపారు

# మీ ఇద్దరు కలలు కనడం మానండి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు




**తెలంగాణ : ఏప్రిల్ 7,**
: కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 11 ఏండ్లు రాష్ట్రానికి ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి. చర్చకు సిద్ధమా?' అంటూ సవాల్ విసిరారు. రాష్ట్రంలో బీజేపీ రావడం అనేది కల అని, మీరిద్దరు కలలు కనడం మానండి అంటూ తీవ్ర స్థాయిలో ఆరోపించారు.

# అంధులను కోర్టుల చుట్టూ తిప్పించడంపై హైకోర్టు జడ్జి ఆగ్రహం




**తెలంగాణ :ఏప్రిల్ 7** :అంధులను కోర్టుల చుట్టూ తిప్పించడంపై హైకోర్టు జడ్జి ఆగ్రహంతెలంగాణ దివ్యాం గుల శాఖ అధికారుల తీరుపై హైకోర్టు జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అంధులను కోర్టుల చుట్టూ తిప్పించడంపై ఆగ్రహి ంచారు. కొందరు అధికారులే నిజమైన అంధులని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్యాయంగా ఉద్యోగాల నుంచి తొలగించారని కొందరు అంధ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా..
సోమవారం విచారణ జరిగింది. వేర్వేరు కారణాలతో తొలగించడంపై 8 ఏళ్లుగా వారు న్యాయపోరాటం చేయడం గమనార్హం.

# సామర్థ్యాలు పెంపొందించడానికి ట్విన్నింగ్ టు స్కూల్స్ కార్యక్రమం ఏర్పాటు



**చెన్నారావుపేట: 7 ఏప్రిల్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల ంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు బోజెర్వు, బాపూనగర్ పాఠశాలలో ఐదవ తర గతి చదువుతున్న విద్యార్థులు భాగస్వామ్య పాఠ శాలలు (ట్విన్నింగ్ టు స్కూల్స్) కార్యక్రమంలో భాగంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో సోమవారం విద్యార్థులు సందర్శించారు.ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఒకరితో ఒకరు తమ జ్ఞానాన్ని, అనుభవాలను మరియు ఉత్తమ పద్ధతులను పంచుకున్నారు.ఈ సంద ర్భంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ మా ట్లా డు తూ: పాఠశాలల ట్విన్నింగ్ టు స్కూల్ కార్యక్రమం ద్వారా విభిన్న సామాజిక, ఆర్థిక నేప థ్యాల నుండి పాఠశాలల మధ్య భాగస్వామ్యం అనేది జ్ఞానం, అనుభవం మరియు ఉత్తమ పద్ధ తులను పం చుకోవడం ద్వారా విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సామర్థ్యం ఎదుగుదలకు దో హద ప డు తుందని తెలి పారు.ఈ కార్యక్రమంలో ట్విన్నింగ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీం దర్, ఉపాధ్యాయులు శ్రీలత, పరమేశ్వర్, సుందర్, బాలక్రిష్ణ, మాధవి, సుమ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్టాక్‌మార్కెట్లకు దూరంగా ఉండాలి: రాహుల్ గాంధీ



**ఢిల్లీ :ఏప్రిల్ 7,** :యువత స్టాక్‌మార్కెట్లకు దూరంగా ఉండాలి: రాహుల్ గాంధీస్టాక్‌మార్కెట్లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యువత స్టాక్‌మార్కెట్లకు దూరంగా ఉం డాలని రాహుల్ గాంధీ సూచించారు. స్టాక్ మా ర్కెట్ల నుంచి డబ్బులు సంపాదించడం భ్రమ అని ఆయన పేర్కొన్నారు. దేశ జనాభాలో కేవలం ఒక శాతం మాత్రమే స్టాక్‌మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని రాహుల్ అన్నారు. ప్రస్తుత సమయంలో స్టాక్‌మార్కెట్లకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాహుల్ తెలిపారు.

# ఖమ్మం నేతాజీ నగర్ లో కాంట్రాక్టర్ రవి ప్రసాద్ హత్య



**ఖమ్మం :ఏప్రిల్ 7,**:కొన్నేళ్లుగా ఓ మహిళతో సహజీవనం చేస్తున్న మృతుడు రవి ప్రసాద్.నాలుగు నెలల క్రితం సత్తుపల్లి నుం డి ఖమ్మంకు వచ్చిన రవి ప్రసాద్.అర్ధరాత్రి ఇరు వురు మధ్యన స్వల్ప ఘర్షణ.రవి ప్రసాద్ ను నెట్టి వేసిన మహిళ..గోడకు తల తగిలి మృతి. మృత దేహాన్ని ఆసుపత్రికి తరలి ంపు.మృతుడిది స్వస్థ లం ఏలూరు జిల్లా చింతలపూడిగా గుర్తింపు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

# పాఠశాలల మధ్య భాగస్వామ్యం - సమన్వయం పునర్వ్యవస్థీకరణ వ్యూహం అత్యంత అవసరం



**నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే లభ్య**
**మీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరి చదవండి కె. గోపాల్ రావు ఎంఈఓ మోతే**

**మోతే : ఏప్రిల్ 7,:** మోతే మండలం, సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల మధ్య భాగస్వామ్యం సమన్వయం పునర్వ్యవస్థీకరణ వ్యూహంలో భాగంగా వివిధ గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోలత పాఠశాల విద్యార్థులు సిరికొండ హై స్కూల్ ను సందర్శించడం జరిగింది. ఈ స్కూల్లో ఉన్న సైన్స్ ప్రయోగశాల, డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ రూములను సందర్శించడం జరిగింది. వివిధ రకాల పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సైన్స్ ప్రయోగశాల ఆ ప్రయోగశాలలో నిర్వహించేటువంటి ప్రయోగాలు, డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ రూములను విద్యార్థులకు చూపించి వాటి యొక్క ఉపయోగాలను వివరించడం జరిగింది. గ్రామాలలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి మోతే మండల విద్యాధికారి కే గోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను, విద్యా సంస్కరణలను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు వివరించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, విద్యార్థుల కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు కేటాయించి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నదని, ప్రతి ఒక్కరు ప్రభుత్వం తీసుకొచ్చిన విద్య సంస్కరణలను ఉపయోగించుకుని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని, సిరికొండ హైస్కూలు ఏర్పడి సుమారుగా 100 సంవత్సరాలు అవుతుందని, ఇంతటి గొప్ప చరిత్ర ఉన్నటువంటి సిరికొండ హై స్కూల్ యొక్క గొప్పతనాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలని,మీ పాఠశాల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలోనే చేరి ఉన్నతమైన విద్యను పొందాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాల పథకాలను వినియోగించుకోవడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో తీసుకొచ్చినటువంటి విద్యా సంస్కరణలను కూడా వినియోగించుకోవాలని, వంద సంవత్సరాల చరిత్ర ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు లేవని, వివిధ సందర్భాలలో ఆయా పాఠశాలలు మూసి వేయడం జరిగిందని, ఒక ప్రభుత్వ పాఠశాలలోనే ఇటువంటి చరిత్ర ఉంటుందని, విద్యార్థుల యొక్క రికార్డులు, సర్టిఫికెట్లు భద్రంగా ఎన్ని సంవత్సరాలైనా ఉంటుందని, ఇలాంటి ఆయా ప్రైవేట్ పాఠశాలలో సౌకర్యాలు ఉండకపోవచ్చని, మీ పరిధిలో ఉన్నటువంటి హైస్కూలలోనే విద్యార్థులకు చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో క్రీడలు, డిజిటల్ క్లాసులు, సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ క్లాస్ రూమ్ లు క్లాసులు నిర్వహించడం జరుగుతుందని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని, ప్రతి ఒక్క ఉపాధ్యాయులు మీ పాఠశాల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో వివరించాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించి వారి యొక్క ఉన్నతకి కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు తీసుకొచ్చినటువంటి విద్యా సంస్కరణలను, విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థులకు తెలియజేసి, ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా విద్యార్థులు చేర్పించేలాగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిరికొండ హై స్కూల్ పరిధిలోగలవిధ గ్రామాల ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోనత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవి

**లయన్స్ క్లబ్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**
**ప్రస్తుత కాలంలో ప్రజలకు విద్య, వైద్యం భారం అవుతుంది.**
**లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం**
**భవిష్యత్‌లో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి.**
**ఇలాంటి సేవా కార్యక్రమాలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటా**
**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నావంతు సహకారం అందిస్తా**
**లయన్స్ క్లబ్ అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు ఇస్తా**
**పెద్ద వంగర మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**





**పెద్దవంగర** :సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న లయన్స్ క్లబ్ కమ్యూనిటీ భవన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజా చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. 1996 నుండి లయన్ క్లబ్ పైన తనకు అవగహన ఉందని ఎంపీ తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు విస్తృత చేయాలనే సదుద్దేశంతో పెద్ద వంగరలో భూమి పూజ చేసుకోవడం హర్షినియమన్నారు. లయన్స్ క్లబ్ కొరకు వరంగల్ లేదా తొర్రూర్ కి వెళ్ళడం సాధ్యం కాని వారికి ఇప్పుడు పెద్ద వంగరలోనే లైయన్స్ క్లబ్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు ప్రయాణ ఖర్చులు అందించడం హర్షినీయం అన్నారు. ప్రస్తుత కాలంలో విద్య, వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఎంపీ పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. తన ఎంపీ నిధుల నుండి లైన్స్ క్లబ్ అభివృద్ధికి 5 లక్షల రూపాయలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతం చేయాలని ఎంపీ అన్నారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, పూర్వపు జిల్లా గవర్నర్ లు రాజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ శ్రీదేవి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రేణుక, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మహా పట్టాభిషేకం వేడుకలు ఉద్యోగం నిర్వహించారు

**రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్**



**భద్రాచలం** :భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. చర్యలు చేపట్టారని, సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకుచేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు



**తేదీ, ఏప్రిల్ 07, 2025 నిర్మల్:**-పట్టణంలో సోమవారం స్థానిక ప్రభుత్వ మాత, శిశు సంరక్షణ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎస్ఎన్ సియు, పోస్ట్ ఆపరేషన్, ఇంజక్షన్ వార్డులను పరిశీలించి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వైద్య చికిత్సలు, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను సంఖ్యను పెంచాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవుట్ పోస్ట్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రోగులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ తనిఖీలో ఆసుపత్రి వైద్యులు డా. సరోజ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రథోత్సవానికి 20000 విరాళం అందించిన రాఘవేందర్ (గట్టు)



**ఎప్రిల్ 7 కల్వకుర్తి** :తలకొండ పల్లి మండలం మాదాయిపల్లి గ్రామంలోని శ్రీ సద్గురు యోగి బాల్లీశ్వరి మాత ఆశ్రమంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీరామనవమి సందర్భంగా భక్తులు నూతన రథోత్సవం ఏర్పాటు చేశారు. నూతన రథోత్సవానికి (కలర్స్, పెయిం టింగ్) కోసం తనవంతుగా 20,000వేల రూపాయలు విరాళం అందించిన వెల్జాల్ గ్రామ బిజెపి నాయకడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ (గట్టు) ను దేవాలయం భక్తులు ఆలయ ప్రాంగణంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.సోమవారం తెల్లవారు జామున 4:00 గం.. కు రథోత్సవం గ్రామం పురవీధుల్లో తిప్పడం జరిగింది. రథోత్సవం వేడుకను చూడడానికి పరిసర ప్రాంతంలో ప్రజలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం. చేశారు. హంగులు, ఆర్బాటలతో,పుష్పాలతో రథంన్ని అంగరంగవైభవంగ ముస్తాబు చెశారు

# పి కె ఓ.సి ప్రాజెక్ట్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సౌరబ్ సుమన్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి

**శుభాకాంక్షలు తెలిపిన ఏరియా టి బి జి కె యస్ నాయకులు**



**మణుగూరు** :ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 కు ప్రాజెక్ట్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సౌరబ్ సుమన్ ను మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు నేతృత్వంలో సోమవారం నాడు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి మిఠాయి ద్వారా శుభాకాంక్షలు అందించారు. 2025బి26 అర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధన లో ప్రత్యేక గుర్తింపు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నత స్థాయి అధికారుల మన్ననలు సంపాదించాలని వారు ఆకాంక్షించారు.. గని ప్రగతి కోసం క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం ప్రదర్శిస్తూ రేయింబవళ్ళు కష్టించి పనిచేసే కార్మికులపై ప్రేమాభిమానాలు చాటుతూ వారిని మరింత ప్రోత్సహించి కార్మిక వర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ప్రమాద రహిత గని గా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని వారంత ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు ముకేశ్ కుమార్, బంగారి పవన్ కుమార్,జంగం రాజ్ కుమార్, నరేష్,నాగరాజు పడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష, 1000/- జరిమానా



**సిద్దిపేట:** ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 13, మందికి 20,500/- వేల రూపాయల జరిమానాసిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 13 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 13 మందికి కలసి ? 20,500/-వేల రూపాయల జరిమాన విధించారు ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారు మూడు రోజుల జైలు శిక్ష పడిన వారి వివరాలు 1 వినోద్ కుమార్ తండ్రి రాం బచ్చన్, నివాసం గజ్వేల్ పట్టణం
ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కె. ప్రవీణ్ కుమార్సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

# చలివేంద్రంలో మజ్జిగతో పాటు త్రాగు నీరు సరఫరా మాజీ హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్

**ప్రారంభించిన డి.ఎస్.పి పార్థసారథి**



**:-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ,పట్టణం లోని మండుతున్న ఎండలకు ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు బురహాన్ పురం మాజీ హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్, పద్మావతి దంపతుల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన డీఎస్పీ కొండం పార్థసారథి తెలిపారు. సోమవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మచ్చ సోమయ్య మెడికల్ దుకాణం ఎదుట చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు అనేక అవసరాల కు పట్టణ కేంద్రానికి వస్తుంటారు. వారి దాహార్తిని తీర్చేందుకు వాటర్ తో పాటు పాటు మజ్జిగ ను పంపిణీ చేస్తారన్నారు. ఈ వేసవి కాలం మొత్తం సుమారు రూ 10 లక్షలు అవుతుందన్నారు. ఈ రూ 10 లక్షలు మచ్చ పద్మావతి, శ్రీనివాస్ లే పెట్టుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తల్లాడ వెంకట రామారావు, మచ్చ వెంకటరామ నరసయ్య, ఉప్పల వెంకటేశ్వర్లు, సోమా కిరణ్ కుమార్, పువ్వాడ హరి ప్రసాద్, తల్లాడ సురేష్, బుద్ధా శ్రీనివాస్, కందిబండ ప్రసాద్, ఉప్పల వెంకన్న, తల్లాడ లోహిత్, గంధసిరి కృష్ణ,ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికై ప్రత్యేక సమావేశం



**మద్దూరు, (ఏప్రిల్ 7) :** ఇటీవల పురపాలికగా ఏర్పడిన మద్దూరు పట్టణాన్ని అభివృద్ధి చేయుటకు గాను ఎన్సిపి కన్సల్టెన్సీ సంస్థ ద్వారా డిపిఆర్ రూపొం దించుటకు సోమవారం రాజకీయ నాయ కులు, ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి యొక్క సలహాలు సూచనలు స్వీకరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఏ ఈ మహేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం బాబు, సంజీవ్, బర్ల మల్లికార్జున్, వీరేష్ గౌడ్, గణప శ్రీనివాస్, గణప చందు విజయ్ కుమార్ గౌడ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద విగ్రహానికి 20000 ఆర్థిక సహాయం అందజేసిన

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**ఎప్రిల్ 7 కల్వకుర్తి** :తలకొండపల్లి మండలం సంఘాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సహాయం చెయ్యాలని మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ మరియు గ్రామంలోని యువకులు నాయకులు తెలియజేయడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 20000 రూపాయలు చందా రూపకంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మలా శ్రీశైలం గౌడ్.నాగరాజు గౌడ్ సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం

**-పిఓ రాహుల్ కు గవర్నర్ అభినందనలు**
**-ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్**
**-గిరిజన సాంప్రదాయ స్వాగతం**
**-గిరిజన సంస్కృతి గొప్పది : గవర్నర్**



**భద్రాచలం** :భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ సోమవారం లాంఛ నంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని గవర్నర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ ఈ సందర్భంగా పిఓ కు తెలిపారు. ఇంకా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ ఫోటో దిగి అక్కడున్న వారిని ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యు లు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలగని వీధి లైట్లు పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో మూడోవాడ్డులో గత రెండు నెలలుగా నుండి విధి లైట్లు వెలగడం లేదనీ విధి ప్రజలు అన్నారు . ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు తక్షణమే చర్య తీసుకుని విధి లైట్లు రిపేర్ చేయాలని అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించాలి

## ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**టిడబ్ల్యూజెఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్**



**మహబూబాబాద్ :**రాష్ట్రం లో పనిచేస్తున్న గిరిజన వర్కింగ్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించి శిక్షణ పత్రాలు అందచేయాలనీ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజెఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భగవాన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో కలెక్టర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు. గత ప్రభుత్వం దళిత జర్నలిస్ట్, మహిళ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించి, శిక్షణ పత్రాన్ని అందచేశారు. అదే తరహా లో గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించి నేటికీ శిక్షణ తరగతులు నిర్వహించలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించి పత్రాలు అందచేయాలనీ కోరారు. దానితో పాటుగా ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్నా వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. రాజీవ్ గాంధీ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకున్న గిరిజన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరారు. గిరిజన జర్నలిస్ట్ ల పిల్లలకు ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ పాఠశాల లో ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావుడ్యా రాము నాయక్, జిల్లా అధ్యక్షుడు తేజవత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గుగులోత్ మహేందర్, నాయకులు శ్రీనివాస్ నాయక్,నర్సింహా నాయక్,మోహన్ నాయక్ ,తాటి సుదర్శన్, తిరుపతి నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్,ఈసం సురేష్, శ్రీ కుమార్, ప్రవీణ్, ఈసం నరేష్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో

**డోర్నకల్ మాజి శాసన సభ్యులు రామసహాయం సురేందర్**



**:-మరిపెడ :**మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండలం లొని తానంచెర్ల గ్రామంలో సోమవారం భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేసిన వరంగల్ మాజి పార్ల మెంట్ సభ్యులు ,డోర్నకల్ మాజి శాసన సభ్యులు శ్రీ రామసహాయం సురేందర్ రెడ్డి ఇట్టి విగ్రహాన్ని కీర్తి శేషులు రామస హాయం రంగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రామసహాయం సత్యనారా యణరెడ్డి తేరా ప్రభాకర్రెడ్డి ముప్పిడి శశిధర్ రెడ్డి ఏర్పాటు చేసారు కోలాటాలు నృత్యాలతో యువకుల జై భీం నినాదాలతో అట్టహాసంగా జరిగింది ఈ కార్యక్రమంలో తేరా ప్రభాకర్ రెడ్డి రామ సహాయం ఆనంద్ రెడ్డి అజిత్రెడ్డి ప్రీతమ్ రెడ్డి చందన్ రెడ్డి సీత వెంకన్న సీత వీరబద్రం సీత అంజి పోలేపాక నాగరాజు పోలేపక గణేష్ నూకల అభినవ్ రెడ్డి మహేందర్ రెడ్డి రాంలాల్ మెంచు అశోక్ వల్లూరి కృష్ణారెడ్డి పాశం నరేష్రెడ్డి సుధాకర్ రెడ్డి ఎంపీటీసీ రమేష్ దిగజార్ల ముకేశ్ వాసం శెట్టి రమేష్ కందిబండ ప్రసాద్ వొడపల్లి రామన్న భగవంత చారీ మదర్ ప్రవీ ణ్ పోలేపక ఎల్లయ్య కొమ్ము అశోక్. సీత గణేష్ దేశోజు నెహ్రు భారత్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ముందస్తు అరెస్ట్

**చలో గిరిజన సంక్షేమ భవన్ కు పోనివ్వకుండా అడ్డుకున్న పోలీసులు**

**పెండింగ్ లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ సబ్సిడీ రుణాలు తక్షణమే విడుదల చేయాలి**

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ డిమాండ్**



**ఎప్రిల్ 7 కల్వకుర్తి :**లంబాడి హక్కుల పోరాట సమితి మరో పోరాటానికి సిద్ధమయింది. 2019-21 సంవత్సరానికి గాను ట్రైకార్ లో ఉన్న 219 కోట్లను వెంటనే మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని సోమవారం గిరిజన సంఘాలు చలో గిరిజన సంక్షేమ భవన్ పిలుపునిచ్చాయి. ఇందుకుగాను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి హడావిడి చేస్తుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-21 సంవత్సరంల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులు స్వీకరించి అందులో నుండి 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించిందని తెలిపారు. వారి ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కును రెడీ చేసి ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ పేరుతో 30 వేల మంది గిరిజన యువతి యువకులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

# హత్య కేసులో నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష: ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీస్



**మద్దూరు, (ఏప్రిల్ 7) :**సోమవారం రోజు నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన జోగు వెంకయ్య అలియాస్ వెంకట్ రాములు తండ్రి హన్మన్న వయస్సు 42 సం.లు అను వ్యక్తిపై హత్య నేరము నిరూపణ అయినందున నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్షతోపాటు, 5000/- రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోవింద్ మొదటి భార్యకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టాక ఆమె చనిపోవటంతో వెంకటమ్మ అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. మొదటి భార్యపెద్ద కూతురు వివాహం కాగా, చిన్న కూతురు గొల్ల కృష్ణవేణి తండ్రి గోవింద్, వయస్సు 24 సం.లు. ఆమె చూపు సరిగ్గా లేకపోవటంతో పాటు , కాలు అంగవైకల్యం ఉన్నందున ఆమె వివాహం చేయలేదు. గత 12 ఏళ్లుగా వెంకటమ్మ ఆమె భర్తతో కలిసి హైదరాబాదులో కూలి పని చేసుకుంటూ జీవిస్తుండగా. ఆమె కుమారునితో కృష్ణవేణి ఉండేది. తేదీ13.02.2022 నాడు భార్య భర్తలతోపాటు ఆమె కుమారుడు కూడ పనికి వెళ్లాక అక్కడే పని చేస్తున్న జోగు వెంకట్రాములు తన కూతురికి మాయ మాటలు చెప్పి తీసుకువెళ్లాడని తెలిసి, వెంటనే రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో 15.02.2022 నాడు వెంకటమ్మ ఫిర్యాదు ఇవ్వగా, 18.02.2025 నాడు సాయంత్రం దాదాపు 4 గంటల సమయంలో వెంకటమ్మ బంధువు గొల్ల రాజు ఫోన్ చేసి మీ కూతురు కృష్ణవేణి కాలిన గాయాలతో మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉన్నదని చెప్పాగా భార్య భర్తలు వెంటనే హైదరాబాద్ నుండి బయలుదేరి వారి కూతురు కృష్ణవేణిని మెరుగైన చికిత్స కోసం అక్కడినుండి నారాయణపేట ప్రభుత్వ హాస్పటల్ కి మరియు అక్కడినుండి మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా ఆరు ఆసుపత్రికి చేరుకొని ఏమైందని తమ కూతుర్ని అడగగా ఆమె నన్ను వింజమూర్ కు చెందిన జోగు వెంకట్ రాములు అనే వ్యక్తి మద్దూర్ గురుకుల హాస్టల్ శివారులోని చెట్ల పొదల్లో తీసుకెళ్లి బలవంతం చేయడానికి ప్రయత్నించగా నేను నిరాకరించడంతో నా పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడని తెలపగా చికిత్స పొందుతూ 19.02.2022 నాడు చనిపోయిందని మా కూతురు చనిపోవడానికి కారణమైన వెంకటరాములపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మద్దూరు పోలీస్ స్టేషన్లో వెంకటమ్మ ఫిర్యాదు ఇవ్వగా అప్పటి మద్దూర్ ఎస్సై ఎం నరేష్ కేసు నమోదు చేయగా, అప్పటి కోస్గి సీఐ జనార్దన్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో ఛార్జ్ సీటు నమోదు చేశారు. డీఎస్పీ లింగయ్య సూచనల మేరకు ప్రస్తుత కోస్గి సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్ ల ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, సి డి వో లు విజయ్ కుమార్, నరసింహులు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం రుజువైనందున సోమవారం నాడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండీ రఫీ నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 5000/-రూ. జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్



**/ నారాయణపేట్ జిల్లా :**జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ గారైన సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ గారి ఆదేశాల మేరకు చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్, న నాగేశ్వరి మరియు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ శ్రీ కె సురేష్ గారు లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉట్కూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెబుతు ంటారు. ఎందుకంటే మెరుగైన జీవితం కోసం ఆరోగ్యంగా ఉండడం తప్పనిసరి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ 7న జరుపుకొంటారు. 1948న ఏర్పాటైన ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అయితే, నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో చాలా మంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు ఈ 5 అలవాట్లు చేసుకుంటే చాలు. మెరుగైన ఆరోగ్యం కోసం ఈ 5 అలవాట్లు..ఈ ఐదు అలవాట్లతో ఆరోగ్యంగా ఉండండి.పౌష్టికాహారం, వేళకు భోజనం: విటమిన్లు, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే కూరగాయలు తీసుకోండి. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవు. పండ్లు ఎక్కువగా తినడం వల్ల మీ శరీరం చక్కగా, సరిసమానంగా ఉంటుంది. తీపి, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం జోలికి వెళ్లొద్దు. అలాగే, సోడా ఎక్కువగా ఉండే పానీయాలు తాగొద్దు.నిత్యం నీళ్లు తాగండి: రోజూ క్రమం తప్పకుండా నీళు తాగడం ఆరోగ్యానికి చాలామంచిది. ఈ అలవాటు వల్ల బరువు తగ్గుతుంది. శరీరంలో ఉండే హానికర విషతుల్య పదార్థాలను బయటకు పంపేస్తుంది. డిహైడ్రేషన్ నుంచి రక్షిస్తుంది. జీర్ణక్రియ, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మిమ్మల్ని ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచుతుంది.

వ్యాయామం చేయండి: నిత్యం వ్యాయామం చేయడం వల్ల చురుగ్గా ఉంటారు. మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులు దరిచేరవు. వ్యాయామం చేసేందుకు సమయం లేనట్లయితే మీ ఇల్లు లేదా ఆఫీసుల్లో లిఫ్టు బదులు మెట్లు ఉపయోగించండి.

తగిన నిద్ర అవసరం: రాత్రివేళ్లలో నిద్రపోవడం ఆరోగ్యానికి చాలామంచిది.మీరు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా 7 నుంచి 8 గంటలు సేపు నిద్రపోవాలి. తగిన నిద్రలేకపోతే ఊబకాయం, గుండె నొప్పి, రక్తపోటు, మ ధుమేహం సమస్యలు వస్తాయి.ఒత్తిడి దూరం చేసుకోండి: ఇటీవల ప్రతి ఒక్కరినీ వేదిస్తున్న మరో అతి పెద్ద సమస్య 'ఒత్తిడి'. దీనివల్ల మనసు ప్రశాంతత కోల్పోవడమే కాదు, ఆరోగ్యం కూడా అదుపుతప్పుతుంది. ఈ నేపథ్యంలో ఒత్తిడి తగ్గించేందుకు అవసమైన విధానాలను తప్పకుండా పాటించండి. యోగా, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందొచ్చు. మనలో వచ్చే కొవ్వు గడ్డలు, వివిధ వ్యాధుల గురించి తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ మరియు డిఫెన్స్ కౌన్సిల్స్ కె లక్ష్మిపతి గౌడ్, న నాగేశ్వరి, డాక్టర్స్ సంతోషి, మరియు హాస్పిటల్ సిబ్బంది మరియు పారాలీగల్ వాలంటీర్స్ , ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువును బాధ్యతగా భావించాలి

**7/4/2025/ నారాయణపేట జిల్లా :** తెలుగు ఉపన్యాసకులు, సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.. విద్యార్థులు చదువును భారంగా కాకుండా బాధ్యతగా భావించినప్పుడే జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో సోమవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువును తల్లిదండ్రులు పంపిస్తున్నారు కదా అని కాకుండా బాధ్యతగా చదవడంతో పాటు ఉన్నత స్థాయి వ్యక్తుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని సాధన చేసిన యెడల ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆయన సూచించారు.పాఠశాల విద్య అనేది జీవితంలో అత్యంత కీలకమైన దశ అని విషయ పరిజ్ఞానంతో కూడిన విద్యను పెంపొందించుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని





ఆయన విద్యార్థులను కోరారు.దేశంలోనే ప్రసిద్ధి చెందిన వివిధ ఉన్నత విద్యాసంస్థలలో చదవడం లక్ష్యంగా పెట్టుకొని కష్టపడితే దేశం గర్వించే స్థాయికి చేరుకుని రాబోయే తరాలకు మార్గదర్శకులుగా ఉంటారన్నారు విద్యార్థి దశ నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అది మన అంతరాలల్లో ఉన్న నిగూఢమైన వృత్తులను సమాజానికి పరిచయం చేస్తుందన్నారు. చదవడం అనేది భారంగా కాకుండా బాధ్యతా భావించాలని కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే మన చదివే మనకు సమాజంలో విలువను పెంచుతుంది అన్నారు.మన ఆశయాల సాధనకు ప్రత్యామ్నాయం అంటూ ఏమీ లేదు మీరు కష్టపడి చదివి జీవితాలను సుందరంగా నిర్మించుకోవాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి,ఉపాధ్యాయులు సిద్రాం మాట్లాడుతూ నైతిక విలువలు ఉన్నత ప్రమాణాలు కలిగిన ఎడల జీవితంలో మంచి స్థాయికి చేరుకుని చదువుకున్న పాఠశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తే అది గెలుపు చిరునామాగా భావించాలన్నారు.సామాజిక మాధ్యమాలతో ఉక్కిరి బిక్కిరి కాకుండా తల్లిదండ్రులు మరియు గురువుల పట్ల వినయంగా ఉండి పాఠశాల స్థాయిలో నేర్చుకున్న అంశాలు వ్యక్తిగత జీవితంలోకి అనువర్తనం చేసుకుని కష్టపడితే మంచి స్థాయిలో స్థిరపడి సమాజానికి తోడ్పాటు నిచ్చే స్థాయిలో ఉంటారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అరుణ,రాధిక,ప్రభావతి, అనిత,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన

**చిలువేరు సమ్మయ్య గౌడ్ యువత పట్ల సమ్మి గౌడ్ సహాయ సహకారాలు ఆదర్శనీయం డివైఎఫ్ఐ యువజన సంఘం**

**:-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో సోమవారం డి వై ఎఫ్ ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని పలికారు. అంతేకాదు క్రీడలతోనే ఉజ్వలమైన భవిష్యత్ ను పొందుతారని అన్నారు. క్రీడల వల్ల మానసికంగా ఉల్లాసంగా ఉండడమే కాకుండా మానసిక శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చని, అదేవిధంగా డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘం వారు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించాలని ఆలోచనతో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ వద్దకు వెళ్లి విషయం తెలిపిన వెంటనే వారు సానుకూలంగా స్పందించి యువత చెడు దారి పట్టుతున్న ఈ రోజుల్లో మీలో ఇలాంటి ఆలోచనలు రావడం గర్వించదగ్గ విషయమని మీరు ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా చేస్తున్న మీ కార్యక్రమాలకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని మాకు భరోసా కల్పించి మమ్మల్ని ముందుకు నడిచేలా ప్రోత్సహించి ప్రథమ బహుమతిగా రూ.10,116 లు అందజేస్తూ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా కల్పించి మా ఆహ్వానం మేరకు విచ్చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిగా డి.ఈ విజయ్ రూ. 5,015 రూపాయలను అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, కొండేటి కళాధర్, గొడిషాల వెంకన్న, రాచర్ల రాములు, గొర్రె వెంకన్న గౌడ్, కాలేరు వెంకన్న, కందుకూరి దాస్, తీగల సునీత, మేన్ను పద్మ, వల్లాల రాజేందర్, వల్లాల శ్రవణ్, అనిల్, శాల్వా సుమన్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముంబై మునుగుతుందా..నిలుస్తుందా : ఆర్సీబీతో హై ఓల్టేజ్ మ్యాచ్



ముంబై: ఐపీఎల్ 2025 లో భాగంగా సోమవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు నువ్వా నేనా అన్నట్లు తలపడనున్నాయి. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ ప్రస్థానం ఆశించినంత సాఫీగా సాగలేదు. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క విజయం మాత్రమే అందుకొని పాయింట్ల పట్టికలో 8వ స్థానానికి పరిమితమైంది. చివరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో స్వల్ప తేడాతో (12 పరుగులు) ఓటమి చవిచూసింది. దీంతో హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై జట్టు ఈ మ్యాచ్‌లో గెలిచి తిరిగి విజయాల పట్టాలెక్కాలని పట్టుదలగా ఉంది. అయితే, గత మ్యాచ్‌కు ముందు రోహిత్ శర్మ గాయపడటం జట్టుకు కాస్త ఆందోళన కలిగించే అంశం. ఈ కీలక ఆటగాడి ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.నెట్స్‌లో రోహిత్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తే అతని లభ్యతపై ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది.మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టోర్నీని ఘనంగా ప్రారంభించింది. కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌పై వరుస విజయాలు సాధించి జోరుమీదుంది. కానీ, సొంత మైదానంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మాత్రం చతికిల పడింది. 8 వికెట్ల తేడాతో ఘోర పరాజయం పాలైంది. రజత్ పటీదార్ నాయకత్వంలోని బెంగళూరు జట్టు ముంబైతో జరిగే మ్యాచ్‌లో గెలిచి మళ్లీ విజయాల బాటలో పడాలని ఉవ్విళ్లూరుతోంది.వాంఖడే స్టేడియం పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, కొత్త బంతితో పేసర్లు విజృంభించే అవకాశం ఉంది. ఓపెనర్లు ఆచితూచి ఆడితే భారీ స్కోర్లు ఖాయం. ఇక్కడ బౌండరీలు చిన్నగా ఉండటం, అవుట్‌ఫీల్డ్ వేగంగా ఉండటం బ్యాటర్లకు కలిసొచ్చే అంశాలు. ఐపీఎల్‌లో ఇప్పటివరకు వాంఖడేలో జరిగిన 119 మ్యాచ్‌ల్లో సగటు మొదటి ఇన్నింగ్స్ స్కోరు 171 పరుగులుగా నమోదైంది. ఛేజింగ్‌కు దిగిన జట్లు 65 సార్లు విజయం సాధించగా, మొదట బ్యాటింగ్ చేసిన జట్లు 53 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. దీంతో టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

హెడ్-టూ-హెడ్ రికార్డు:ముంబై ఇండియన్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు మొత్తం 33 మ్యాచుల్లో తలపడగా అందులో 19 మ్యాచుల్లో ముంబై గెలిచింది. 14 మ్యాచుల్లో విజయం సాధించింది. 2008 ఏప్రిల్ 20వ తేదీన తొలిసారిగా ఈ రెండు జట్లు తలపడగా.. చివరిసారిగా 2024 ఏప్రిల్ 11వ తేదీన తలపడ్డాయి.

# మావాడొచ్చాడు.. ఇప్పుడు రండ్రా చూసుకుందాం



ఐపీఎల్ 2025లో వరుస పరాజయాలను ఎదుర్కొంటోంది ముంబై ఇండియన్స్. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లల్లో గెలిచింది ఒక్కటే. తన మూడో మ్యాచ్‌లో కోల్‌కత నైట్ రైడర్స్ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆ జట్టు వరుస ఓటములకు ఫుల్ స్టాప్ పడింది గానీ దాన్ని నిలబెట్టుకోలేకపోయింది.లక్నో సూపర్ జెయింట్స్‌పై జరిగిన ఈ తరువాతి మ్యాచ్‌లో మళ్లీ ఓడింది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ ఖాతాలో ఉన్న పాయింట్ల సంఖ్య రెండు మాత్రమే. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచిందా టీమ్. దీని తరువాత చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు మాత్రమే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో నేడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీ కొట్టబోతోంది ముంబై ఇండియన్స్. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. వాంఖెడే స్టేడియం దీనికి వేదిక. ఇందులో- భారీ రన్‌రేట్‌తో గెలిస్తే గానీ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మెరుగుపర్చుకోలేని స్థితి ఆ జట్టుది. ఈ పరిస్థితుల్లో ముంబై ఇండియన్స్‌కు గ్రేట్ న్యూస్ అందింది. బౌలింగ్ బ్యాక్ బోన్ జస్‌ప్రీత్ బుమ్రా.. జట్టుకు అందుబాటులోకి వచ్చాడు. రాయల్ ఛాలెంజర్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడటం దాదాపుగా ఖాయమైంది. ప్రస్తుతం అతను వందశాతం ఫిట్‌నెస్‌తో ఉన్నాడని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ మెడికల్ టీమ్ తెలిపింది.మూడు నెలల కిందట బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మధ్యలో గాయం వల్ల తప్పుకొన్నాడు జస్‌ప్రీత్ బుమ్రా. మధ్యలో ఛాంపియన్స్ ట్రోఫీకీ దూరం అయ్యాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ ఆడిన తొలి నాలుగు మ్యాచ్‌లల్లోనూ ఆడలేదు. ఈ మూడు నెలల పాటు బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో రిహాబిలేషన్‌లో గడిపాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు.ముంబై ఇండియన్స్ ఆడిన నాలుగు మ్యాచ్‌లల్లో రెండింట్లో ప్రత్యర్థులు భారీ స్కోర్ చేసిన విషయం తెలిసిందే. లక్నో సూపర్ జెయింట్స్ 203, అంతకుముందు గుజరాత్ టైటాన్స్ 196 పరుగులు చేశాయి. దీన్ని కొట్టలేకపోయారు బ్యాటర్లు. ఇక్కడే బౌలింగ్ వైఫల్యం అనేది స్పష్టంగా కనిపించింది. ఒక్క కోల్‌కత నైట్ రైడర్స్‌పై మాత్రమే ముంబై బౌలర్లు రాణించారు. ఆ జట్టును 116 పరుగులకే కట్టడి చేశారు.ఈ నాలుగు మ్యాచ్‌లల్లో జస్‌ప్రీత్ బుమ్రా ఆడలేదు. ఈ పరిణామాల మధ్య జస్‌ప్రీత్ బుమ్రా ఆ జట్టుకు అందుబాటులోకి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అటు తొలుత బ్యాటింగ్‌కు దిగినా లేదా బంతిని అందుకున్నా బౌలింగ్ డిపార్ట్‌మెంట్ రాటుదేలుతుందని ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది.ముంబై ఇండియన్స్ తుది జట్టులో- రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), విల్ జాక్స్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కేప్టెన్), నమన్ ధీర్, మిచెల్ శాంట్నర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా, విఘ్నేష్ పుథూర్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.

# హిట్టర్ల సన్ రైజర్స్ ‘16’.. కావ్య పాపకు ఏడుపే తక్కువ..



ఆటల్లో ఓటమి కాదు.. ఓడిన తీరు ఎలా ఉంది? అనేది చూస్తారు.. పోరాడి ఓడితే గెలిచిన జట్టు కంటే ఎక్కువ పేరు వస్తుంది.. ఇక ఎంతో అంచనాలు ఉండి.. దారుణంగా ఫెయిల్ అయితే అంతకుమించిన విమర్శలు మొదలవుతాయి.

ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ తీరు చూస్తుంటే ముక్కున వేలేసుకోవాల్సి వస్తోంది.ప్రత్యర్థి అడ్డాలో ఓటమి పాలైతే అది కాస్త సహజం.. సొంత గడ్డపై ఎవరైనా సులువుగా గెలుస్తారు. కానీ, సన్ రైజర్స్ చేతులెత్తేస్తోంది. వరుసగా నాలుగో మ్యాచ్ లోనూ 17వ ఓవర్ లోపే ఓడిపోయింది.ఇక ఆదివారం సన్ రైజర్స్ కచ్చితంగా గెలుస్తుందని భావించారు. కారణం.. సొంత మైదానం ఉప్పల్ కు తోడు గుజరాత్ టైటాన్స్ వంటి ఓ మాదిరి జట్టు ప్రత్యర్థి కావడమే. కానీ, అంతకంతకు అన్నట్లుగా మరింత దారుణంగా పరాజయం పాలైంది.విధ్వంసక ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మకు ఈసారి ఇషాన్ కిషన్ తోడైనందున సన్రైజర్స్ ఈసారి 300 కొడుతుంది అనుకుంటే 150 చాల్లే అన్నట్లుగా ఆడుతోంది. టాప్ ఆర్డర్ లోని ముగ్గురూ దారుణంగా విఫలం అవుతున్నారు. గుజరాత్ తో మ్యాచ్ లో అభిషేక్ (16 బంతుల్లో 18), ట్రావిస్ హెడ్ (5 బంతుల్లో 8) ముందుగానే ఔట్ అయిపోయారు.తొలి మ్యాచ్ లో సెంచరీ కొట్టిన ఇషాన్ కిషన్ మళ్లీ ఆ స్థాయి బ్యాటింగ్ చేయడమే లేదు. గుజరాత్ పై 14 బంతులు ఆడి 17 పరుగులే చేశాడు. 50 పరుగులకే ఈ ముగ్గురి వికెట్లు పడిపోయాయి.కాగా.. తమ జట్టు ఆటతీరుతో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ కు ఏడుపే తక్కువైంది. నెటిజన్లు ముద్దుగా 'కావ్య పాప' అంటూ పిలుచుకునే కావ్య మారన్.. సన్ రైజర్స్ ప్రతి మ్యాచ్ కు హాజరవుతుంటారు. ఆటగాళ్ల ప్రదర్శన సందర్భంగా కావ్య హడావుడి చేస్తుంటారు. అయితే, ఈ సీజన్ లో మొదటి మ్యాచ్ తర్వాత కావ్యలో జోష్ కనిపించడం లేదు. గుజరాత్ తో మ్యాచ్ లో మరీ నిరాశకు గురయ్యారు. "ఏం చేస్తున్నారు వీరంతా? మరీ ఇంత ఘోరమైన బ్యాటింగా?" అన్నట్లుగా ఫేస్ మాద్చేశారు. ఇప్పుడిదంతా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# 300 కాదు.. మళ్లీ 16.. సన్ రైజర్స్ దారుణమైన డౌన్ ఫాల్



సీజన్ ప్రారంభానికి ముందు 300 కొట్టే జట్టు ఏదైనా ఉందంటే అది సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) మాత్రమే అని గొప్పగొప్ప మేధావులు అంచనా వేశారు.సీజన్ ఇలా మొదలైందో లేదో.. తొలి మ్యాచ్ లో 286 పరుగులు కొట్టగానే అహెూ ఒహెూ అంటూ పొగడ్తలు.. కానీ, ఆ తర్వాతే సీన్ మారిపోయింది. సన్ రైజర్స్ డౌన్ ఫాల్ మొదలైంది.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ ఎడిషన్ లో సన్ రైజర్స్ ఆట నానాటికీ తీసికట్టు అన్నట్లుగా మారింది. ఎక్కడి 286.. ఎక్కడి 150..? ఈ సారి 300 కొట్టిన తొలి ఐపీఎల్ జట్టుగా నిలుస్తుందని అనుకుంటే అందులో సగం పరుగులైనా చేయడం లేదు. లీగ్ లో వరసగా నాలుగో ఓటమిని మూటగట్టుకుంది.

ఇక పైకి లేవడం కష్టమే..?గత సీజన్ లో దుమ్మురేపి ఐపీఎల్ కు కొత్త నిర్వచనం ఇచ్చిన సన్ రైజర్స్ ఈసారి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలుస్తోంది. ఎక్కడైతే 300 కొడుతుందని భావించారో అదే సొంతగడ్డపై దారుణ ప్రదర్శన చేస్తోంది. ఇదంతా చూస్తుంటే సన్ రైజర్స్ ఇక పైకి లేవడం కష్టమే అనే అభిప్రాయం కలుగుతోంది.ఆదివారం మ్యాచ్ లో మరోసారి సన్ రైజర్స్ కు ’16’ అంకె కనిపించింది. ఉప్పల్ లో గత నెల 27న లక్నోతో జరిగిన మ్యాచ్ లో 190 పరగులు చేసినా ప్రత్యర్థి 16.1 ఓవర్లో ఛేదించింది.సన్ రైజర్స్ విధించిన 163 పరుగుల టార్గెట్ ను మార్చి 30న ఢిల్లీ క్యాపిటల్స్ 16 ఓవర్లనే కొట్టిపారేసింది.విశాఖపట్నంలో ఈ నెల 3న కోల్ కతా నైట్ రైడర్స్ 200 పరుగులు చేయగా.. సన్ రైజర్స్ కేవలం 16.4 ఓవర్లలోనే ఆలౌటైంది.ఆదివారం ఉప్పల్ లోనే సన్ రైజర్స్ 152 పరుగులకు ఆలౌటవగా.. గుజరాత్ టైటాన్స్ 16.4 ఓవర్లలోనే కొట్టిపారేసింది.300ను మనసులోంచి తీసివేయాలిసన్ రైజర్స్ ప్రధాన బలం బ్యాటింగ్. నిరుడు దానితోనే ఫైనల్స్ వరకు వెళ్లింది. అయితే, ఈసారి బ్యాటింగే బలహీనతగా మారింది. ఓడిన అన్ని మ్యాచ్ లలో బ్యాటింగ్ వైఫల్యమే కారణం.

ఓపెనర్లు హెడ్, అభిషేక్ విఫలమైతే సరైన మిడిలార్డర్ బ్యాటర్ లేకపోవడం సన్ రైజర్స్ ప్రధాన లోపం. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి ఉన్నప్పటికీ.. అతడు చివర్లో వచ్చి 30-40 పరుగులు చేసి స్కోరును పెంచగలడే కానీ.. అమాంతం తరహా కాదు.

# సిరాజ్‌కు రోహిత్ అన్యాయం.. కాక రేపుతున్న కొత్త కాంట్రవర్సీ



మహ్మద్ సిరాజ్.. ఈ పేరు చెబితేనే ఐపీఎల్ టీమ్స్ భయపడుతున్నాయి. ఆర్సీబీకి చాలా ఏళ్ల పాటు ఆడుతూ వచ్చిన మియా.. ఈసారి గుజరాత్ టైటాన్స్‌కు మారాడు. టీమ్ మారడంతో అతడు రెచ్చిపోయి బౌలింగ్ చేస్తున్నాడు. ఇప్పటివరకు 4 మ్యాచుల్లో కలిపి 9 వికెట్లు పడగొట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సండే ఫైట్‌లో 4 ఓవర్లలో 17 రన్స్ ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. ప్రతి మ్యాచ్‌లోనూ అతడు అదరగొడుతున్నాడు. దీంతో ఒకవైపు సిరాజ్‌ను మెచ్చుకుంటూనే.. మరోవైపు అతడికి అన్యాయం చేశాడంటూ హిట్‌మ్యాన్ రోహిత్ శర్మపై విమర్శలూ వస్తున్నాయి. అసలేం జరుగుతోంది అనేది ఇప్పుడు చూద్దాం..వికెట్ల మోతసిరాజ్ దమ్మున్న పేసర్. గత కొన్నేళ్లుగా వైట్‌బాల్ క్రికెట్‌లో వికెట్లతో దుమ్మురేపుతున్నాడు. అయినా రీసెంట్‌గా ముగిసిన చాంపియన్స్ ట్రోఫీ టీమ్‌కు అతడ్ని ఎంపిక చేయలేదు సెలెక్టర్లు. పాత బంతితో వికెట్లు తీయడం, అలాగే డెత్ ఓవర్లలో బ్రేక్‌త్రూలు అందించడంలో సిరాజ్‌కు తడబాటు ఉందనే కారణం చూపి అతడ్ని దుబాయ్ ఫ్లైట్ ఎక్కించలేదు. అయితే తాజా ఐపీఎల్‌లో మిడిల్ ఓవర్లలో వికెట్ల మోత మోగిస్తున్నాడు సిరాజ్. పాత బంతితో డెత్ ఓవర్లలోనూ బ్రేక్‌త్రూలు అందిస్తూ గుజరాత్‌కు ప్రధాన ఆయుధంగా మారాడు. స్లో డెలివరీస్, యార్కర్స్‌తో పాటు సీమ్, స్వింగింగ్ బాల్స్‌తో బ్యాటర్లకు పోయిస్తున్నాడు.దిమ్మతిరిగే జవాబుఐపీఎల్‌లో సిరాజ్ బౌలింగ్‌తో రచ్చ చేస్తుండటంతో ఇలాంటోడ్ని చాంపియన్స్ ట్రోఫీకి ఎందుకు సెలెక్ట్ చేయలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సిరాజ్ పవర్‌ప్లేలో వేయలేడు, పాత బంతితో రాణించడలేడని అన్నారు కదా.. ఇప్పుడు ఏమంటారు అంటూ బీసీసీఐతో పాటు కెప్టెన్ రోహిత్ మీద అంతా సీరియస్ అవుతున్నారు. సిరాజ్‌కు హిట్‌మ్యాన్ అన్యాయం చేశాడని సోషల్ మీడియాలో చాలా మంది నెటిజన్స్ అంటున్నారు. ఇలాంటోడ్ని మిస్ చేసుకున్నారు అని సీరియస్ అవుతున్నారు. వన్డే వరల్డ్ కప్-2023 ఫైనల్‌లో సిరాజ్‌తో ఆరంభంలోనే బౌలింగ్ చేయించి ఉంటే.. ఆ ట్రోఫీ మిస్ అయ్యేది క్షాదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కొత్త బంతితో పాటు పాత బంతితోనూ సిరాజ్ అదరగొడుతున్నాడని.. రోహిత్ సంధించిన అన్ని ప్రశ్నలకు అతడు దిమ్మతిరిగే ఆన్సర్ ఇచ్చాడని మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్ సిద్ధు అన్నాడు. మియా కంప్లీట్ బౌలర్ అని.. అతడికి ఇదే తన సెల్యూట్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తాడు.

# పంత్‌పై ప్రేమ చంపుకోని హీరోయిన్.. మళ్లీ హింట్ ఇచ్చిందిగా..

లక్నో సూపర్ జియాంట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఇప్పుడు ఫామ్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. తాజా ఐపీఎల్ సీజన్‌లో లక్నో టీమ్ పడుతూ లేస్తూ ప్రయాణిస్తోంది. ఒక మ్యాచ్‌లో గెలుపు, ఇంకో దాంట్లో ఓటమి అనేలా ఆ టీమ్ సిచ్యువేషన్ ఉంది. పంత్ కెప్టెన్‌గా తనకు ఉన్న లిమిటెడ్ రిసోర్సెస్‌ను వాడుకొని మంచి ఫలితాలు రాబడుతున్నాడు. అయితే బ్యాటర్‌గా అతడు ఫెయిల్ అవడం టీమ్‌కు బిగ్ మైనస్‌గా మారింది. దీంతో అతడు దానిపై ఫోకస్ చేస్తున్నాడు. ఈ తరుణంలో పంత్‌కు బూస్టప్ ఇచ్చేలా కామెంట్ చేసిందో హీరోయిన్. అతడి టీమ్‌కు సపోర్ట్ చేస్తూనే.. పనిలో పనిగా పించ్ హిట్టర్ మీద ప్రేమనూ చూపించింది. ఎవరామె అనేది ఇప్పుడు చూద్దాం..మర్చిపోలేక..పంత్ టీమ్ అంటే తనకు ఇష్టమని స్టార్ హీరోయిన్ ఊర్వశీ రౌటేలా కామెంట్ చేసింది. ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ జట్టయిన ఆర్సీబీతో పాటు లక్నో సూపర్ జియాంట్స్‌కు ఈసారి తాను మద్దతు ఇస్తున్నట్లు ఆమె తెలిపింది. అయితే ఆర్సీబీ గురించి చెప్పినందుకు లైట్ తీసుకున్నా.. లక్నో పేరు చెప్పడంతో ఊర్వశీ-పంత్ ప్రేమాయణం మరోమారు బయటపడిందని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. అతడ్ని




హీరోయిన్ మర్చిపోలేకపోతోందని కామెంట్స్ చేస్తున్నారు.హింట్ అదిరిందిపంత్ ఏ టీమ్‌లో ఉంటే ఆ టీమ్‌కు ఊర్వశీ సపోర్ట్ చేస్తుందని అంటున్నారు నెటిజన్స్. అప్పట్లో రిషబ్ ఢిల్లీ క్యాపిటల్స్‌లో ఉన్నప్పుడు ఆ జట్టుకే తన మద్దతు అని చెప్పిందని.. ఇప్పుడు ఎల్ఎస్‌జీ అని మాట మార్చేసిందని చెబుతున్నారు. దీన్ని బట్టే పంత్‌ను ఆమె ఎంతగా ఇష్టపడుతోందో అర్థం చేసుకోవచ్చని కామెంట్స్ చేస్తున్నారు. పంత్ పేరు నేరుగా చెప్పకపోయినా.. మనసు చంపుకోలేక ఇన్‌డైరెక్ట్‌గా తమ రిలేషన్ గురించి ఇలా హింట్ ఇచ్చిందని అంటున్నారు. కాగా, పంత్-ఊర్వశీ లవ్‌లో ఉన్నారని గత కొన్నేళ్లుగా రూమర్స్ వస్తూనే ఉన్నాయి. 2018లో వీళ్లు డిన్నర్‌కు వెళ్లారని, అప్పటి నుంచి డేటింగ్‌లో ఉన్నారనే గాసిప్స్ వినిపిస్తున్నాయి.

మరో అమ్మాయితో..మిస్టర్ ఆర్పీ.. అంటూ అతడ్ని ఉద్దేశించి ఊర్వశీ అప్పట్లో చేసిన పోస్టులు దీనికి మరింత ఊతం ఇచ్చాయి. అయితే వాళ్లు నిజంగానే రిలేషన్‌లో ఉన్నారా.. లేదా.. అనేది క్లారిటీ లేదు. కాగా, ఇషా నేగి అనే మరో అమ్మాయితో పంత్ ప్రేమలో ఉన్నాడంటూ ఆ మధ్య పుకార్లు వచ్చాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దాని మీద రియాక్ట్ అవలేదు. ఈ తరుణంలో మరోమారు పంత్ టీమ్‌కు ఊర్వశీ సపోర్ట్ చేయడంతో వాళ్ల ప్రేమను ఇన్‌డైరెక్ట్‌గా బయటపెట్టిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా, ఇదే ఇంటర్వ్యూలో పంత్‌తో యాడ్ చేసే చాన్స్ వస్తే ఎస్ చెబుతారా అని ఊర్వశికి క్వశ్చన్ ఎదురైంది. దీనికి ఆమె స్పందిస్తూ.. స్క్రిప్ట్‌ను బట్టి నిర్ణయం తీసుకుంటానని తెలిపింది.

# హర్షద్ మెహతా స్కాం నుంచి ఇప్పటి వరకు.. భారత స్టాక్ మార్కెట్‌లో 5 అతిపెద్ద క్రాష్‌లు..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్ బాంబు ప్రపంచవ్యాప్త స్టాక్ మార్కెట్లలో విధ్వంసం సృష్టిస్తోంది. ట్రంప్ నిర్ణయం వల్ల ఈ రోజు దేశీయ స్టాక్ మార్కెట్లో గందరగోళం నెలకొంది. ప్రపంచ ఈక్విటీలలో తీవ్ర పతనం మధ్య భారత మార్కెట్ల స్టాక్ సూచీలు బ్లడ్ బాత్ చేశాయి. ఇన్వెస్టర్లకు పీడకలనే మిగిల్చాయి. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడటంతో భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇవాళ ‘బ్లాక్ మండే’గా నిలిచింది. ఈరోజు సెన్సెక్స్ దాదాపు 4000 పాయింట్లు పడిపోయింది. నిఫ్టీ కూడా 5 శాతం క్షీణించింది. ఇది భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద పతనాలలో ఒకటి. హర్షద్ మెహతా స్కామ్, 2008 ఆర్థిక మాంద్యం సమయంలో పెట్టుబడిదారులు ఆర్థికంగా ఎలాగైతే ఎదురుదెబ్బ తిన్నారో.. అచ్చం అలాంటి పరిస్థితే ఇవాళ కూడా ఎదురైంది. ఈ రోజు ముందు వరకూ స్టాక్ మార్కెట్లో ఇలాంటి క్షీణత కేవలం 5 సార్లు కనిపించింది. వాటి గురించి ఒక్కొక్కటిగా తెలుసుకుందాం.హర్షద్ మెహతా స్కామ్ క్రాష్ (1992)1992లో హర్షద్ మెహతా కుంభకోణం బయటపడినప్పుడు భారత స్టాక్



మార్కెట్‌కు తొలిసారిగా అతిపెద్ద షాక్ తగిలింది. 4000 కోట్లకు పైగా జరిగిన ఈ కుంభకోణం బయట పడగానే సెన్సెక్స్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఏప్రిల్ 28, 1992న సెన్సెక్స్ 570 పాయింట్లు (12.7 %) పడిపోయింది. స్టాక్ మార్కెట్లో ఒకే రోజులో జరిగిన అతిపెద్ద పతనం ఇదే.కేతన్ పరేఖ్ స్కామ్ క్రాష్ (2001)2001 లో కేతన్ పరేఖ్ స్కామ్ మరోసారి భారత స్టాక్ మార్కెట్లను కుదిపేసింది. స్టాక్ మార్కెట్ బ్రోకర్ కేతన్ పరేఖ్ కుంభకోణాలు వెలుగులోకి వచ్చిన తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లో భయాందోళనలు నెలకొన్నాయి. దీని కారణంగా సెన్సెక్స్ 176 పాయింట్లు పడిపోయింది. ఇదే సమయంలో గుజరాత్‌లో సంభవించిన భూకంపం పెట్టుబడిదారులను మరింత గందరగోళం పెంచింది.ఎన్నికల షాక్ క్రాష్ (2004)2004లో మరోసారి ప్రభుత్వం పగ్గాలు చేపడుతుందని స్టాక్ మార్కెట్లు ఆశించాయి. కానీ అనూహ్యంగా ఎన్నికల ఫలితాల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ(యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్) ప్రభుత్వం అధికారంలో వచ్చింది. ఓటర్ల అసాధారణ తీర్పు ఫలితంగా స్టాక్ మార్కెట్ ఆశలు అడియాసలయ్యాయి. దీంతో మే 17న సెన్సెక్స్ 11.1 శాతం పాయింట్లు పడిపోయింది.ప్రపంచ మాంద్యం (2008)2008లో లెమాన్ బ్రదర్స్ పతనం వార్త ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను కుదిపేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రేయ్ ఎవడ్రా ఇది ఎడిట్ చేసింది..రామ్ చరణ్‌ను ఇలా అవుట్ చేశారేంట్రా



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తాజాగా నటిస్తోన్న చిత్రం "పెద్ది". ఉప్పెన ఫేం బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ షాట్ పేరిట గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.ఈ వీడియోలో రామ్ చరణ్ మాస్ అవతార్‌లో కనిపించాడు. రంగస్థలం తర్వాత తిరిగి రామ్ చరణ్ మాస్ లుక్‌లో కనిపించిన సినిమా ఇదే."ఏదైనా నేలమీద ఉన్నప్పుడే చేసేయ్యాలి.. పుడాతామా ఏంటి మళ్లీ." ఉత్తరాంధ్ర యాసలో రామ్ చరణ్ చెప్పే డైలాగ్స్ కేక పుట్టించాయి. ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో రామ్ చరణ్ కొట్టిన సిక్స్ షాట్ మాత్రం హైలెట్ అని చెప్పాలి.ఏఆర్ రెహమాన్ ఇచ్చిన బీజీఎం ఆకట్టుకుంది.టీజర్ మొత్తం గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. దీంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. సోషల్ మీడియాలో ఎక్కడా చూసిన "పెద్ది" ఫస్ట్ షాట్ గ్లింప్స్ హల్‌చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ కొట్టిన సిక్స్ షాట్‌పై అనేక మీమ్స్ వస్తున్నాయి. రామ్ చరణ్ కొట్టిన సిక్స్‌తో బాక్సాఫీస్ రికార్డులు బ్రేక్ అవుతాయ్ అంటూ మెగా అభిమానులు మీమ్స్ చేస్తున్నారు. మరికొందరు ప్రభాస్ బౌలింగ్‌లో రామ్ చరణ్ బ్యాటింగ్ చేయగా, దాన్ని ఎన్టీఆర్ క్యాచ్ పట్టుకున్నట్టు చేసిన ఓ మీమ్ తెగ వైరల్ అవుతుంది.రామ్ చరణ్ అవుట్ అవ్వడంతో పవన్ కల్యాణ్ డ్యాన్స్ కూడా జత చేయడం ఈ మీమ్‌లో కనిపించింది. ఇదిలా ఉంటే రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాపై మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.అయితే బాక్సాఫీస్ వద్ద 'గేమ్ ఛేంజర్'సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. ఇంకా చెప్పాలంటే రామ్ చరణ్ కెరీర్‌లోనే 'గేమ్ ఛేంజర్' సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. దీంతో "పెద్ది" సినిమాపై మెగా పెట్టుకున్నారు.

# ఆ సందేశం చూడగానే కన్నీళ్లు వచ్చాయి



మలయాళ దర్శకుడు, నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు ఆదాయపన్ను శాఖ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన తల్లి మల్లిక సుకుమారన్ స్పందించారు. తాము భయపడడం లేదని చెప్పారు. ఈ విషయంలో మమ్ముట్టి తమకు మద్దతుగా నిలిచారని అన్నారు. "నా బిడ్డ పృథ్వీ ఏ తప్పు చేయలేదు. మేం దర్యాప్తునకు సిద్ధంగా ఉన్నాం. భయపడాల్సిన పని లేదు. ఈ విషయంలో మాకు మద్దతు ఇస్తోన్న వారికి కృతజ్ఞతలు. మమ్ముట్టి మాకు ధైర్యాన్నిస్తున్నారు. ఆయన ప్రస్తుతం చెన్నైలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ వార్తలను చూసి 'అన్నీ సర్దుకుంటాయి' అని సందేశం పంపారు. ఆ సందేశం చూడగానే నాకు కన్నీళ్లు వచ్చాయి. పృథ్వీరాజ్ కంటే మమ్ముట్టి ఎంతో ప్రముఖుడు. అయినప్పటికీ ఆయన మాకోసం సమయం తీసుకొని మాకు మెసేజ్ చేశారు. అది ఆయన గొప్పతనం" అని అన్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో మోహన్‌లాల్ నటించిన 'ఎల్2-ఎంపురాన్' చిత్రం గత నెల 27న ప్రేక్షకుల ముందుకొచ్చింది. అప్పటినుంచి ఈ సినిమాను పలు వివాదాలు వెంటాడుతున్నాయి. ఇటీవల ఈ దర్శకుడికి ఆదాయపన్నుశాఖ ఈ-మెయిల్ ద్వారా నోటీసు పంపింది. అందులో నాలుగు చిత్రాలకు సహ నిర్మాతగా వ్యవహరించినప్పుడు పొందిన ఆదాయానికి సంబంధించి వివరాలు కోరింది. దాంతోపాటు గోల్డ్, జనగణమన, ఆదేశించింది.

# ధనుష్ కు మూడు రెట్లు ఎక్కువగా శివ కార్తికేయన్...



కోలీవుడ్ లో ఇప్పుడు మీడియం హీరోలదే హవా! యాంకర్ గా వచ్చి ఆపైన సినిమాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఇవాళ తారాస్థాయిని చేరుకున్నాడు శివ కార్తికేయన్ అయితే... తమిళ చిత్రసీమలో ఇవాళ ఏ స్థాయి హీరోకూ సాలీడ్ హిట్స్ అనేవి పడటం లేదు. అజిత్ మంచి విజయం దక్కి చాలా కాలమే అయ్యింది. దాంతో అతని అభిమానులు 'గుడ్ బ్యాడ్ అగ్లీ'మీదే ఆశలు పెట్టుకున్నారు. ఇక విజయ్ ఇప్పుడు సినిమాల మీద కంటే... రాజకీయాల మీదనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. పొంగల్ కు రాబోతున్న 'జన నాయగన్' ఆయన చివరి చిత్రం అనే ప్రచారం బాగా జరుగుతోంది. ఇక రజనీకాంత్ 'జైలర్' సక్సెస్ తర్వాత వచ్చిన 'లాల్ సలామ్' ఆడలేదు. దాంతో ఆగస్ట్ 14న రాబోతున్న 'కూలీ'తో ఆయన తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని నమ్ముతున్నారు. కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మంచి విజయాన్ని అందుకున్నా... ఆ తర్వాత సోలోగా చేసిన 'ఇండియన్ -2' పరాజయం పాలైంది. ఇక విక్రమ్, శింబు, సూర్య, కార్తీ వంటి వాళ్ళు కూడా జయాపజయాలతో కుస్తీలు పడుతున్నారు.ఈ నేపథ్యంలో శివ కార్తికేయన్ మూవీ 'అమరన్' దీపావళి కానుకగా వచ్చి ఏకంగా రూ. 300 కోట్ల గ్రాస్ ను వసులూ చేసింది. ఈ మూవీతో అతను ఓవర్ నైట్ బిగ్ స్టార్ గా మారిపోయాడు. ప్రస్తుతం శివ కార్తికేయన్ సుధా కొంగర దర్శకత్వంలో 'పరాశక్తి' మూవీ చేస్తున్నాడు. ఈ సినిమాకు అతను ఏకంగా రూ. 30 కోట్ల పారితోషికం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. చిత్రం ఏమంటే... హాలీవుడ్ సినిమాల్లో సైతం నటించిన ధనుష్ కూడా ఇంత రెమ్యూనరేషన్ డిమాండ్ చేయడం లేదట. ధనుష్ మొన్నటి వరకూ పది కోట్ల రూపాయలను మాత్రమే తీసుకునే వాడని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. హీరోగా, డైరెక్టర్ గా ధనుష్ కు మిశ్రమ స్పందనే లభిస్తోంది. అతని తాజా చిత్రం 'జాబిలమ్మ నీకు అంతకోపమా' తెలుగులోనే కాదు తమిళంలోనూ ఆడలేదు. ధనుష్ హీరోగా నటించిన 'సార్' సినిమా మంచి విజయాన్ని సాధించింది. గత యేడాది ధనుష్ నటించిన 'కెప్టెన్ మిల్లర్, రాయన్' చిత్రాలు విడుదలయ్యాయి. వాటికి మిశ్రమ స్పందనే లభించింది. దాంతో త్వరలో రాబోతున్న 'కుబేర' మీద ధనుష్ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. అలానే స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాలో ధనుష్ హీరోగానూ నటించాడు. అది అక్టోబర్ లో వస్తోంది. మరి ఈ రెండు సినిమాలు హిట్ అయ్యి ధనుష్ సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడేమో చూడాలి. సో... ఓవర్ ఆల్ గా చూసుకుంటే... ధనుష్ కంటే కూడా ఇవాళ విజయాలలోనూ, పారితోషికంలోనూ శివ కార్తికేయన్ దే పైచేయిగా ఉంది.

# గుడ్ బ్యాడ్ అగ్లీ వస్తోందట...



అజిత్ కుమార్, త్రిష, సిమ్రాన్ కీలక పాత్రలు పోషించిన సినిమా 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఏప్రిల్ 10న ఈ సినిమా విడుదల కాబోతోంది. అయితే తెలుగులో విడుదల అవుతుందో లేదో అనే సందేహానికి మేకర్స్ ట్రైలర్ ను విడుదల చేసి చెక్ పెట్టేశారు. ఏప్రిల్ 10న తెలుగులోనూ ఈ సినిమా జనం ముందుకు వస్తుందని ట్రైలర్ చివరిలో తెలిపారు. తమిళ మూవీ ట్రైలర్ విడుదలై మూడు రోజులు కాగా... కాస్తంత ఆలస్యంగా సోమవారం తెలుగు ట్రైలర్ ను విడుదల చేశారు. అయితే... అజిత్ కు వీరాభిమానులు ఉన్న తమిళనాడు మీదే నిర్మాతలు ఎక్కువ ఫోకస్ పెట్టినట్టు అర్థమౌతోంది. సో... తెలుగు, తమిళ భాషల్లో 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న వస్తుందనే అనుకోవాలి. అద్విక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించాడు. ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్, సునీల్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు.

# ఆ రెండు సినిమాలు తెలుగులో రావట్లేదు...



ఏప్రిల్ 10న రెండు పాన్ ఇండియా సినిమాలు విడుదల అవుతాయనే ప్రచారం కొంతకాలంగా జరిగింది. ఇందులో ఒకటి సన్నీ డియోల్ నటించిన హిందీ చిత్రం 'జాట్' కాగా రెండోది అజిత్ హీరోగా నటించిన తమిళ సినిమా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అయితే ఈ రెండు సినిమాలకు సంబంధించి తెలుగు వారికి సంబంధం ఏమిటంటే...ఈ సినిమాను నిర్మించి తెలుగు వారే. 'జాట్' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీసంస్థ భారీగా నిర్మించింది. తెలుగువాడైన గోపీచంద్ మలినేని ఈ సినిమాకు దర్శకుడు. అతని ఇదే తొలి హిందీ చిత్రం. అలానే తమిళ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ తమిళ దర్శకుడైన అధిక్ రవిచంద్రన్ తో నిర్మించింది. పలు మార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు ఏప్రిల్ 10న జనం ముందుకు వస్తోంది. ఇక మొదటి నుండీ 'జాట్' సినిమాను ఏప్రిల్ 10నే తీసుకొస్తామని చెబుతున్నారు. అయితే... ఈ రెండు సినిమాలు కూడా తెలుగులోనూ ఏప్రిల్ 10నే విడుదల అవుతాయని మేకర్స్ చెబుతూ వచ్చారు. కానీ ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు.అటు 'జాట్', ఇటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాలకు ఆ యా భాషల్లో, ఆ యా ప్రాంతాల్లో పబ్లిసిటీ చేస్తున్నారు కానీ తెలుగులో మాత్రం కేవలం ప్రచార చిత్రాలకే పరిమితం అయిపోయారు. చూస్తుండగానే ఏప్రిల్ 10 దగ్గరకు వచ్చేసింది. 'జాట్' సినిమాకు సంబంధించిన రాములోరి పాటను శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం విడుదల చేశారు. దాంతో మూవీపై పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రచారంలోనూ సన్నీడియోల్ పాల్గొంటున్నాడు. అయితే 'జాట్'ను తెలుగులో విడుదల చేయాలని నిర్మాతలు భావించినా... తెలుగు వర్షన్ పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి కాలేదని తెలుస్తోంది. ఏప్రిల్ 15కి కానీ ఫస్ట్ కాపీ రాదట. ఆ లెక్కన 10న కేవలం హిందీ రిలీజ్ కే నిర్మాతలు పరిమితం అవుతున్నారట. ఒకవేళ అన్నీ బాగుండి... హిందీలో ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే... వెంటనే ఏప్రిల్ 18న తెలుగు వర్షన్ రిలీజ్ చేస్తారట.

'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా విషయానికి వస్తే... నిజానికి ఈ సినిమాను గత యేడాది దీపావళికి రిలీజ్ చేస్తామని చెప్పారు. ఆ తర్వాత 'విడా ముయూర్చి' కారణంగా సంక్రాంతికి వాయిదా వేశారు. అప్పుడూ ఈ సినిమా రాలేదు. చివరకు 'విడా ముయార్చి' ఫిబ్రవరిలో విడుదల కావడంతో 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ని ఏప్రిల్ 10న తమిళ, తెలుగు భాషల్లో రిలీజ్ చేస్తామని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ప్రకటించింది. కానీ ఎప్పుడైతే 'విడా ముయార్చి' పరాజయం పాలైందో చిత్ర నిర్మాతలు పునరాలోచనలో పడినట్టు తెలుస్తోంది. ఎందుకంటే... 'విడా ముయార్చి' తెలుగులోనూ 'పట్టుదల' పేరుతో డబ్ అయ్యి ఇక్కడా ఫ్లాప్ అయ్యింది. సో... ఏప్రిల్ 10న కేవలం తెలుగు వర్షన్ ను మాత్రం రిలీజ్ చేసి, పాజిటివ్ రిజల్ట్ ను సినిమా దక్కించుకుంటే... అప్పుడు తెలుగులో రిలీజ్ చేద్దామని అనుకుంటున్నారట. అయితే.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ సినిమా పంపిణీ పరంగా బిజీగానే ఉంది. ఈ రెండు సినిమాలు తెలుగులో రాకపోయినా... అదే సంస్థ ప్రదీప్ మాచిరాజు నటించిన 'అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి' సినిమాను పంపణీ చేస్తోం ది. కాబట్టి... ఓరకంగా ఈ రెండు సినిమాల డబ్బింగ్ వర్షన్ విడుదల కాకపోవడం, కలిసి వచ్చే అంశం.

# గోదారి గట్టుపైన సుమంత్ ప్రభాస్

న్యూ ఏజ్ మూవీ 'మేమ్ ఫేమస్' తో హీరోగా తెరంగేట్రమ్ చేసిన సుమంత్ ప్రభాస్ ఇప్పుడు మరో సినిమాలో నటిస్తున్నాడు. ఇది రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. అభినవ్ రావు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఎం.ఆర్. ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్స్ తో పాపులరైనా సుభాష్ చంద్ర ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సోమవారం చిత్ర నిర్మాతలు ఈ సినిమా టైటిల్ ను రివీల్ చేశారు. ఈ చిత్రానికి 'గోదారి గట్టుపైన' అనే టైటిల్ ను పెట్టినట్టు తెలిపారు. 'సంక్రాంతి వస్తున్నాం' మూవీ లోని హిట్ పాట నుండి ఈ పదాలను తీసుకున్నామని అన్నారు.



గోదారి గట్టుపైన' సినిమా గురించి దర్శకుడు సుభాష్ చంద్ర మాట్లాడుతూ, "ఒక చల్లని సాయంత్రం వేళ ప్రశాంతమైన గోదావరి నది ఒడ్డున మీ స్నేహితులతో కూర్చుని సమయం గడపడం ఎంత ప్రశాంతంగా ఉంటుందో మా సినిమా కూడా అంతే ప్రశాంతంగా ఉంటుంది. అందమైన భావోద్వేగాలతో నిండి ఉంటుంది. గోదావరి జిల్లాలోని వేల్పూరు, రేలంగి, భీమవరం నేపథ్యంలో కథ సాగుతుంది. అందుకే ఈ మూవీకి 'గోదారి గట్టుపైన' అనే పేరు పెట్టాం. పశ్చిమ గోదావరి ప్రాంతంలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలను

ఈ సినిమాలో చూడొచ్చు" అని అన్నారు. ఇందులో రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కాసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణవర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి నాగ వంశీకృష్ణ సంగీతం అందిస్తున్నారు.

# శుభవార్త చెప్పిన తమన్నా



హీరోయిన్ తమన్నా అందం రోజు రోజుకు పెరుగుతుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇటీవల ఫుల్ గ్లామర్ ట్రీట్‌తో ఈ పాల బుగ్గల సుందరి అదరగొడుతోంది. ఆమె తెలుగు సినిమాల్లో కనిపించి చాలాకాలం అయినప్పటికి తెలుగు స్టార్ హీరోయిన్స్ లిస్ట్‌లో తమన్నా పేరు ఇప్పటికి టాప్‌లోనే ఉంటోంది. తమన్నా క్రేజ్ ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు కావస్తోన్న తమన్నాలో ఎటువంటి మార్పు లేదు.తమిళ, తెలుగు, హిందీ భాషల్లో నటించిన తమన్నా ఫుల్ పాపులారిటీని సంపాదించుకుంది. ముఖ్యంగా తమన్నా తెలుగు సినిమాల ద్వారానే బాగా ఫేమస్ అయింది. తెలుగు స్టార్ హీరోల అందరితోనూ నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తమన్నా ప్రస్తుతం సినిమాల కన్నా వెబ్ సరీస్‌ల్లోనే ఎక్కువగా నటిస్తోంది. తన తోటి హీరోయిన్లు కాజల్, నయనతార, రకుల్, సమంత వంటి వారంతా పెళ్లి చేసుకోగా, తమన్నా మాత్రం ఇంకా సినిమాల్లో నటిస్తునే ఉం ది.ఆ మధ్య తమన్నాకు ఆఫర్లు తగ్గినప్పటికీ తిరిగి పుంజుకుని వరుస సినిమాల్లో నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ సినిమాలతో పాటు, వెబ్ సిరీస్‌ల్లో మారిపోయింది.

# మార్కెట్‌లోకి అనసూయ కొత్త వీడియో.. చూస్తే మెంటల్ ఎక్కాల్సిందే

యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అనసూయ ఏం చేసిన కూడా సంచలనమే అన్నట్టుగా ఉంటుంది. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ తరువాత యాంకర్‌గా , హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇలా పలు విభిన్న పాత్రల్లో కనిపిస్తూ మెప్పిస్తోంది. ముఖ్యంగా జబర్దస్త్ షో ద్వారా మంచి పాపులారిటీని సంపాదించుకున్న అనసూయ..తద్వారా పలు సినిమాల్లో కూడా ఛాన్స్‌లు కొట్టేసింది.క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. ముఖ్యంగా రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా



అనసూయ నటనకు మంచి గుర్తింపు దక్కింది. వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది.. హీరోయిన్లతో సమానంగా అనసూయ క్రేజ్ ఉందంటే.. ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో చెక్కుచెదరని అభిమానగణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు.ఆమె కోసమే కొందరు దర్శకులు కథలు రాస్తున్నారంటే..అనసూయ ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందం , అభినయం రెండు ఉన్న అనసూయకు వివాదాలు కూడా కొత్తేం కాదు. బహిరంగంగానే ముద్దులు, హగ్గులు, బికినీలతో రచ్చ చేస్తూ..ట్రోలింగ్ బారిన పడుతున్నారామె.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861